# మార్చి 1న ప్రధాని మోడీ విశాఖకు రాక

### - పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



విశాఖపట్టణం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్ : భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున శుక్రవారం పరిశీలించారు. వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేసే నిమిత్తం మార్చి 1న దేశ ప్రధాని విశాఖపట్టణం వస్తున్న నేపథ్యంలో ఏయూ వేదికగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సిటీ పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ , హెచ్.పి.సి.ఎల్. ఉన్నతాధికారులతో పాటు ఆంధ్రా యూనివర్సిటీ మైదానాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం మిగతా 2లో




నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

శనివారం
24--2-2024
పేజీలు 8

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


# 27న సదస్సుకు హాజరు కావాలి

### వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 27వ తేదీన పార్టీ ముఖ్య సమావేశాన్ని నిర్వహించనున్నారని దీనికి జిల్లా నుంచి ఆహ్వానితులంతా తప్పక హాజరుకావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ కోరారు. గుంటూరు మంగళగిరి సి.కె.కన్వెన్షన్ హాల్ నందు 27వ తేదీ మంగళవారం జరిగే ఈ కీలకమైన సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు, జేసీయస్ మండల ఇంచార్జిలు, నియోజకవర్గ ఎన్నికల బూత్ ఇంఛార్జ్, జేసీయస్ నియోజకవర్గ ఇంఛార్జ్, పార్టీ పరిశీలకులు, జిల్లా జేసీయస్ కో-ఆర్డినేటర్లు తప్పనిసరిగా పాల్గొనేలా ఆయా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ముందు జరిగే ఈ కీలక సమావేశానికి పై ఆహ్వానితులంతా తప్పనిసరిగా హాజరు కావాలని కృష్ణదాస్ కోరారు.

### జనసేనానికి

# బీసీలు అంటేచిన్న చూపా..?

### బీసీలుఓటర్లు ఎక్కువగా ఉండే నియోజకవర్గం విజయనగరం

### -అది నుంచి స్థానికులకే పట్టం కడుతున్న విజయనగరం ఓటర్లు

విజయనగరంబ్యూరో, ఫిబ్రవరి 23,మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లాలో పార్టీ బలోపేతానికి పై జనసేనాని దృష్టి పెట్టలేదా..? పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టడం లేదా..? అంటే అవుననే సమాధానం వస్తోంది.జనసేనాని నిజంగా పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుని ఉంటే జిల్లాలో జనసేన పార్టీకి ఈ పరిస్థితి వచ్చేది కాదని జనసైనికులు అంటున్నారు. విజయనగరం జిల్లా బీసీలకు అడ్డాగా ఉన్న జిల్లా. అటువంటి జిల్లాలో జనసేన జిల్లా ఇంచార్జి పగ్గాలు ఓసి మహిళకు అప్పగించడంతో జనసేన లో ఉన్న బిసిలాంతా గుర్రుగా ఉన్నారు. అంతే కాకుండా విజయనగరం నియోజకవర్గం లో జనసేన పార్టీకి ఇంచార్జి గా స్థానికేతరాలు అయినా పాలవలస యాషిశ్వినికి అప్పగించారు. ఆమె కనీసం అధికార పక్ష విమర్శలను తిప్పికొట్టలేని పరిస్థితి.విజయనగరం నియోజకవర్గం లో రాష్ట్ర స్థాయిలో పదవులు పొందిన వ్యక్తులను దీటుగా ఎదుర్కొనే వ్యక్తులను నియమించాలి. ఆర్థిక బలం అంగబలం, సామాజిక బలం ఉన్న వ్యక్తులను నియముంచాలి. అటువంటి ఆర్థిక, అంగ, సామాజిక, స్థానిక బలం ఉన్న వ్యక్తి గురాన అయ్యలు. గురాన అయ్యలకు విజయనగరం పార్టీ పగ్గాలు అప్పగించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని జనసైనికులు అంటున్నారుహేమాహేమీలు...అత్యంత ప్రతిష్టాత్మక జిల్లా. రెండు పెద్ద తలలు ఏలుతున్న జిల్లా. రాజకీయంగా విప్లవ జిల్లా. పార్టీ పరంగా కాకుండా అభ్యర్థి ని చూసే జిల్లా. అయినా కూడా జనసేనానికి పట్టని జిల్లా. స్థానిక విజయనగరం లో 2009 పి.ఆర్.పి కిసుమారు 30వేల పైచీలకు ఓట్లు వచ్చినా 2019 లో జనసేనకి కేవలం 6500 ఓట్లు కే పరిమితి అవ్వడానికి ప్రధాన కారణం స్థానికులకు కాకుండా పక్క జిల్లా కి, ఏమాత్రం రాజకీయ అనుభవం లేని వారికి సీటు ఇవ్వడంమీ కారణంగా చెబుతున్నారు.అంతే కాకుండా జిల్లా మొత్తం ఒక కార్పొరేట్ సంస్థ చేతుల లో జనసేన పార్టీ ని పెట్టడం కూడా ఒక కారణంగా చెబుతున్నారు.2019 లో సుమారు 6 సీట్లు వారి సంస్థ లో పనిచేసిన వారికే కేటాయించిన ఘనత వారిది. కేవలం ఆర్థిక సామర్థ్యం ఉందని నెపం తప్పా, రాజకీయ నేపథ్యం లేని కుటుంబం. స్థానికులు కారు పోని కులం ఉందా అంటే, తూర్పు కాపులు కారు. ఇన్ని పొరపాట్లు నడుమ 2019 ఎన్నికలు ఎలాగో జరిగిపోయాయి. అప్పుడు జరిగిన పొరపాట్లు మళ్ళీ జరగవని, ఆ సంస్థ చేతిలో పార్టీ ని పెట్టి తప్పు చేశామని స్వయంగా జనసేనానే జిల్లా కేడరు తో మీటింగ్ లో చెప్పినట్లు సమాచారం.2019 లో ఓటమి తరువాత ఇప్పుడు జిల్లా ని శాసిస్తున్న మహిళలు ఇద్దరూ పార్టీ గాలికి వదిలేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అనూహ్యంగా పాలవలస యశస్వి పార్టీ పదవి తో మళ్ళీ జిల్లా లో అడుగుపెట్టారని జనసైనికులు అంటున్నారు.వచ్చిన దగ్గర నుండి ఒక నియంతలా వ్యవహరిస్తూ, పార్టీ ప్రయోజనం పక్కన పెట్టి స్వప్రయోజనం కోసం పాటు పడుతూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇంతలో మళ్ళీ కార్పొరేట్ సంస్థ పాత పరిచయాల తో పార్టీ లో మిగతా 2లో

### ఈస్ట్ క్యూ 6 బెర్త్ అభివృద్ధికి

# పనులను అప్పగించిన విశాఖ పోర్టు



**విశాఖపట్నం,ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు, ఐఏఎస్ నేతృత్వంలో ఆస్తుల ద్వారా విలువ పెంపొందించే విధానంలో పూర్తి లాండ్ లార్డ్ పోర్టుగా మారుతోంది. పోర్టు ఇన్నర్ హార్బర్ లోని ఈక్యూ 6 బెర్త్ ను అభివృద్ధి మరియు యాంత్రీకరణ చేయుట కొరకు మెస్సర్స్ ఎవర్ సన్ మెరైన్ ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్ కు పనులను అప్పగించింది. పిపిపి విధానంలో ఈ పనులను సదరు సంస్థ చేపట్టనుంది. పోర్టు విభాగాధిపతులు మరియు ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఆధ్వర్యంలో చైర్ పర్సన్ శుక్రవారం పనులను అప్పగించారు. ఈ పనులు పూర్తి అయితే పోర్టు సరుకు రవాణాలో మరింత మెరుగుదల కనిపిస్తుందని చైర్ పర్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ క్యూ 6బెర్త్ పాక్షిక యాంత్రీకరణ తో ఉంది. దీని పొడవు 255 మీటర్లు. ప్రస్తుతం యాంత్రీకరణ లో భాగంగా నూతనంగా 1500 టన్స్ పర్ అవర్ (హెచ్ ఎం సి) మిగతా 2లో

# 25న గ్రూప్-2 పరీక్ష

### జిల్లాలో 82 పరీక్ష కేంద్రాలు

### హాజరు కానున్న 24,500 మంది అభ్యర్థులు

### ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

### జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్



**శ్రీకాకుళం,ఫిబ్రవరి 23,మేజర్‌న్యూస్:** గ్రూప్-2 పరీక్షలు నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎపిపిఎస్సీ నిర్వహిస్తున్న గ్రూప్-2పరీక్షలు ఈ నెల 25న జరుగుతున్న పరీక్షలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైజన్ ఆఫీసర్లు గా సీనియర్ జిల్లా అధికారులను నియామకం చేసినట్లు చెప్పారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా నిర్వహించాలన్నారు. సమయ పాలన పాటించి నిర్దేశిత సూచనలు విధిగా పాటించాలన్నారు. మెటీరియల్ తీసుకువెళ్లే వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. లైజన్ అధికారులు మెటీరియల్ తీసుకువెళ్లిన సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు.అడిషనల్ ఎస్.పి ఎన్.కాజల్ మాట్లాడితూ పరీక్ష కేంద్రాలలో వద్ద బందోబస్తూ ఏర్పాట్లపై వివరించి, పరీక్ష సమయాల్లో జిరాక్స్ షాపులు మూసివేయాలన్నారు.ఈ పరీక్షలకు 24,500 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు వివరించారు. మొత్తం 82 పరీక్ష కేంద్రాలకు ఒకొక్క కేంద్రానికి లైజన్ ఆఫీసర్, చీఫ్ సూపరింటెండెన్, రూట్ ఆఫీసర్ల కు నియమించడం జరిగింది. పరీక్ష ఉదయం 10.30 గంటలు నుండి 01.00 గంట వరకు జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలు వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను, అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా దూర ప్రాంతాల నుండి సరిపడ ఆర్టీసీ బస్సులు నడపాలని సంబంధిత ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయాలని, ఎవరికి అప్పగించిన విధులు వారు బాధ్యతతో పనిచేయాలన్నారు. గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. సిటింగ్ ఏర్పాట్లను ముందుగానే చూసుకోవాలన్నారు. ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులను, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎపిఇపిడిఎల్ అధికారులకు చెప్పారు. ముందుగానే సిటింగ్ ఏర్పాట్లు, వెలుతురు ఉందా లేదా చూడాలని దీనిపై చీఫ్ సూపరింటెండెంట్లు దృష్టి సారించాలని స్పష్టం చేశారు.ఎపిపిఎస్సీ నుండి సహాయ కార్యదర్శి వసంత కుమార్ మాట్లాడుతూ జిల్లా ట్రెజరీలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని రూట్ ఆఫీసర్స్ ఉదయం 5:30 కి హాజరై మెటీరియల్ తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లోకి మిగతా 2లో

### విక్టోరియా ఆసుపత్రిలో

# సోలార్ ప్లాంటును ప్రారంభించిన జిల్లా కలెక్టర్

### ఏసి.ఎస్.ఆర్. కింద సమకూర్చిన ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా



**విశాఖపట్నం, ఫిబ్రవరి23, మేజర్‌న్యూస్: -** విక్టోరియా(ఘోష) ఆసుపత్రిలోని విద్యుత్ అవసరాలను తీర్చే నిమిత్తం 80 కిలో వాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్ ప్లాంటును జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున శుక్రవారం ప్రారంభించారు. సి.ఎస్.ఆర్. కింద ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా కంపెనీ ఈ ప్యానళ్లను సమకుర్చగా జిల్లా కలెక్టర్ ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సోలార్ ప్లాంటు ద్వారా నెలకు 8 వేల నుంచి 9 వేల యూనిట్ల విద్యుత్ వస్తుందని దీని వల్ల ఆసుపత్రిలో ఇక నుంచి విద్యుత్ కొరత సమస్యే ఉండదని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఘోష ఆసుపత్రిలోని రోగుల అవసరాలను తీర్చడంలో ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా మిగతా 2లో

# నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, ఫిబ్రవరి23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలో వార్డు ప్రజలకు మౌలిక వసతులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 6వ జోన్ గాజువాక పరిధి లోని 65 వార్డులో పలు అభివృద్ధి పనులకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైయస్సార్సీపి సమన్వయకర్త ఉరుకూటి చందు, వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ మిగతా 2లో

### సార్వత్రిక ఎన్నికలకు

# పక్కా ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, ఫిబ్రవరి 23 , మేజర్ న్యూస్ :** త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో ఎన్నికల ముందస్తు ఏర్పాట్ల పై నోడల్ అధికార్లు, ఈఆర్ఓ, ఎఈఆర్వోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏచిన్న తప్పుకు అవకాశం లేకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులన్నింటినీ కల్పించాలన్నారు. వికలాంగులు, వృద్దులకు ర్యాంపులు తప్పని సరిగా వుండాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో మోడల్ (నమూనా) పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈవీయంల ద్వారా ఓటు వేసే విధానం, తమ ఓటు ఎక్కడ వుందో తెలుసుకునే విధానాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. సీప్ (ఎస్ వి ఈ ఈ పి) కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. నోడల్ అధికారులు వారి విభాగాలకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు పక్కాగా వుండేలా ప్రణాళికాయుతంగా పనులు చేపట్టాలన్నారు. పోలింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు, అవసరమైన వాహనాలు, సామగ్రి, పోస్టల్ బ్యాలట్ నిర్వహణ, నిఘా కార్యక్రమాలు, సమాచార పారదర్శకత మొదలైన అంశాలను లోతుగా పరిశీలించుకోవాలన్నారు. ల అంతకు ముందు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఎమ్.కె.మీనా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెట్టరు, అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులను గురించి, ఎన్నికల ముందస్తు ఏర్పాట్లను గూర్చి తెలియజేశారు. స్ట్రాంగ్ రూమ్ లు, లెక్కింపు కేంద్రాలు, ఎన్నికల సిబ్బంది నియామకం, పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు, సీప్ కార్యక్రమ నిర్వహిణ, అవగాహనా కార్యక్రమాలు మొదలైన వాటిని గూర్చి తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో చిన్నికృష్ణ, నోడల్ అధికారులు డ్వామా పిడి ఇ.సందీప్, ఆర్అండ్ బి ఈఈ రమేష్, మత్స్యశాఖ డిడి ప్రసాదరావు, ఎపిఎమ్ఐపి పిడి కె.వి.లక్ష్మి, డి.ఎస్.ఓ, కెవిఎల్ ఎన్ మూర్తి, పౌర సరఫరాల డి.యం. జయంతి, లీడ్ బ్యాంక్ మేనేజరు సత్యనారాయణ, డి.సి.ఓ. కిరణ్ కుమారి, అసెంబ్లీ నియోజకవర్గాల ఈఆర్ఓలు సత్యవాణి, కె.మనోరమ, కె.గీతాంజలి, తాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి అందాలపల్లిగా మార్చడమే నా లక్ష్యం

### - మంత్రి అమర్‌నాథ్ -రూ.15 కోట్ల విలువైన పనులకు మంత్రి అమర్‌నాథ్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



**అనకాపల్లి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లిలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. సుమారు 15 కోట్ల రూపాయలు విలువైన పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనకాపల్లి మండలంలోని సిహెచ్ అగ్రహారంలో 26. 50 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామీణ పశు వైద్య కేంద్రాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అదేవిధంగా మార్టూరు ~ామంలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీ.సీ డ్రైలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆ తర్వాత మార్టూరులో 43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఇదే గ్రామంలో 23.94 లక్షల రూపాయలు ఖర్చుతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే 12 లక్షల రూపాయలతో నిర్మించిన రజకుల కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఇదే గ్రామంలో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసే కార్యక్రమానికి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. అలాగే సీతానగరం గ్రామంలో 36 లక్షల రూపాయల ఎంపీ లాడ్స్ తో నిర్మించిన జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రహరీని మంత్రి ప్రారంభించారు. అలాగే తుమ్మ పాల నుంచి రోడ్డు మీదుగా కే.బి.పేట వరకు 232 లక్షల రూపాయలతో నిర్మించిన తారురోడ్డును మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. కొత్తూరు-2లో 25 లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ వెల్నెస్ మిగతా 2లో

# బేరసారాల 'లోకం'..!



### -టీడీపీ అసంతృప్త వాదులపై దృష్టిసారించిన 'మాధవి' -సీటు తనదే అంటూ.. తనకు సహకరించాలంటూ బేరసారాలు -నైతికత మరిచి... కొనుగోళ్ళరాజకీయాలకి తెరలేపిన 'లోకం'..? -పునరాలోచనలో సదరు టీడీపీ నేతలు

**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** ఆ వెనుకబడిన జిల్లాలోని ఓ నియోజకవర్గంలో విచిత్ర రాజకీయం చోటు చేసుకుంటుంది. పొత్తులో భాగంగా టికెట్ నాకే వస్తుంది మీరు కూడా నాకు సపోర్ట్ చేయండి అంటూ ద్వితీయ శ్రేణి టీడీపీ నేతలకు టచ్ లోకి వెళ్తున్నారట జనసేన ఇంఛార్జి. సదరు నియోజకవర్గంలో తనకు పోటీగా ఉన్న టీడీపీ ఇంఛార్జి పై అసంతృప్తితో ఉన్న టీడీపీ నేతలు అందరికి రాయభారాన్ని సైతం పంపిస్తున్నారట. దీంతో ఆ నియోజకవర్గంలో ని ఎ ~ొత్తుల పార్టీలో రాజకీయం రసవత్తరంగా సాగుతోంది.అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొలది విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. ప్రధానంగా పొత్తులో ఉన్న టీడీపీ , జనసేన పార్టీల మధ్య టికెట్ ఫైట్ తీవ్రంగా ఉంది. టీడీపీ నుండి నియోజకవర్గ ఇంఛార్జి మిగతా 2లో

# బేరసారాల 'లోకం'..!

(మొదటి పేజీ తరువాయి)

కర్రోతు బంగార్రాజు రేసులో ఉండగా, జన సేన నుండి మహిళా నాయకురాలు లోకం మాధవి రేసులో ఉన్నారు. ఇద్దరు నేతలు కూడా టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. ఎంతలా అంటే ఉమ్మడిగా చేయాల్సిన కార్యక్రమాలను సైతం సింగిల్ గా చేస్తూ ఎవరి హైప్ ను వాళ్ళు క్రియేట్ చేసుకుంటున్నారు.

నువ్వా...నేనా అన్న చందంగా పోటా... పోటీగా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా తమ తమ పార్టీ ల మ్యాని ఫెస్టోతో పాటు సొంత మ్యాని ఫెస్టో లను సైతం అమలు చేస్తాం అంటూ హామీలను ఇస్తున్నారు. అక్కడితో ఆగకుండా వాళ్ళ, వాళ్ళ అధినేతలకు దగ్గరగా ఉండే కొంత మంది నేతలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ సిఫార్సులు సైతం చేయించుకుంటూ టికెట్ కోసం ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. దీంతో నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన, టీడీపీ లో టికెట్ ఫైట్ నెలకొంది. అయితే ఈ పరిణామాలు అన్ని ఇలా కొనసాగుతున్న తరుణంలో జన సేన ఇంఛార్జి లోకం మాధవి ఒక అడుగు ముందుకు వేసి కొనుగోలు రాజకీయానికి తెర దీసారని ప్రచారం సాగుతోంది.నియోజకవర్గ టీడీపీ లో ద్వితీయ శ్రేణి టీడీపీ నాయకలకు గేలం వేస్తున్నారు లోకం మాధవి. నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు పై అసంతృప్తిగా ఉన్న నేతల లిస్ట్ బయటకు తీసి వారితో టచ్ లోకి వెళ్తున్నారు. టికెట్ నాకే వస్తుందని, జన సేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం తనకు హామీ ఇచ్చారని నియోజకవర్గానికి చెందిన ఇద్దరు టీడీపీ నేతలతో టచ్ లోకి వెళ్లారని సమాచారం. మీ సహకారం కావాలని, మీరు తోడుంటే టికెట్ తో పాటు,గెలుపు కూడా ఈజీ అంటూ రాయభారం పంపించారని తెలిసింది. నియోజకవర్గం లోని పూసపాటి రేగ మండలానికి చెందిన, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మి నాయుడు, డెంకాడ మండలానికి చెందిన మాజీ ఎంపీపీ కంది చంద్ర శేఖర్ తో పాటు మరి కొంత మంది పార్టీ నాయకులకు ఈ రాయభారన్ని పంపించారని సమాచారం. వాస్తవానికి టీడీపీ నేతలు తమ్మి నాయుడు, కంది చంద్ర శేఖర్ ఇద్దరు నేతలూ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు పై కొంత కాలంగా అసంతృప్తి తో ఉన్నారు. బంగార్రాజు తో పాటు ఇద్దరు నేతలు కూడా టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసి విఫల మయ్యారు. తమను కాదని బంగార్రాజు వైపే అధిష్టానం మొగ్గు చూపడంతో దీంతో అప్పటి నుండి బంగార్రాజు పై కాసింత అసంతృప్తి తో ఉన్నారు ఇద్దరు నేతలు. ఇదే అదునుగా భావించిన జనసేన ఇంఛార్జి లోకం మాధవి సదరు నేతలను తన వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని సమాచారం. దీంతో ఇద్దరు నేతలకు రాయ భారాన్ని సైతం పంపించినట్లు తెలిసింది.ఆ రాయభారాన్ని అందుకున్న ఇద్దరు నేతలు కూడా పునరాలోచనలో పడ్డట్టు నియోజకవర్గంలో చర్చ సాగుతోంది. లోకం మాధవి పంపిన రాయ భారానికి ఇద్దరు నేతలు ఓకే అంటే మాత్రం రాజకీయం తల కిందలు అయ్యే అవకాశాలు ఉన్నాయంటూ పెద్ద యెత్తున ప్రచారం జరుగుతోంది

## మార్చి 1న ప్రధాని మోడీ విశాఖకు రాక

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం పరిశీలించారు. దేశ ప్రధాన మంత్రి వస్తున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పా ట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. బలమైన బ్యారికేడ్లు వేయాలని, విద్యు త్ సంబంధిత సమస్యకు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, తాగునీటి వసతి, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆయా విభాగాల అధికా రులకు సూచించారు. ఏయూ ఇంజీరింగ్ కళా శాల మైదానంలో ఉన్న హెలిప్యాడ్ ను పరిశీ లించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, హెచ్.పి.సి.ఎల్. ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఏయే విభాగాలు ఏయే పనులు చేపట్టాలి, ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజీవ్ గోయల్, అభిషేక్ త్రివేది, సురేంద్ర గుప్త, సిజీఎం (హెచ్.ఆర్.) కిరణ్ కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పాత్రుడులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ అభివృద్ధే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజలకు మౌలిక వసతులుతో పాటు సంక్షేమ పథకాలు వైయస్సార్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. 65వ వార్డు పరిధిలో భానోజీ తోట, బీసీ రోడ్డు, తదితర ప్రాంతాలలో సుమారు రూ.34.68 లక్షల వ్యయంతో ఎస్.డబ్ల్యు డ్రైన్, రోడ్లు, కాలువలు, కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దడంతో పాటు ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు.అనంతరం గాజువాక శాసన సభ్యులు మాట్లాడుతూ గాజువాక అభివృద్ధి కొరకు కోట్లాది రూపాయలు జీవీఎంసీ నిధులతో పాటు ఎమ్మెల్యే నిధులను జోడించి అభివృద్ధి చేశామన్నారు. ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు జగనన్న ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా శాసన సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు ప్రసాద బాబు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంటును ప్రారంభించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

లిమిటెడ్ యాజమాన్యాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఆ కంపెనీ ద్వారా కేజీహెచ్, ప్రభుత్వ వసతి గృహాలు, ఇతర చోట్ల చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. విక్టోరియా ఆసుపత్రిలో కుర్చీలు కూడా సమకూర్చేందుకు ఈ కంపెనీ ముందుకు రావటం హర్షణీయమన్నారు. అందరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారు.కార్యక్రమంలో ఘోష ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం. రవీంద్రనాథ్, ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ హెచ్.ఆర్. హెడ్ డి.ఎస్. వర్మ, ఇతర అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## 25న గ్రూప్-2 పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

సెల్ ఫోన్ అనుమతించ బడదన్నారు. పరీక్ష నిర్వహణకు తీసుకోవలసిన పలు అంశాలు వివరించారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, డిఎస్పి శృతి, ఎపిపిఎస్సీ

సెక్షన్ ఆఫీసర్లు భాస్కర రావు, జిల్లా అధికారులు ఎపిసి జయ ప్రకాష్, జిల్లా పరిషత్ డిప్యూటి సిఈఓ వెంకట్ రామన్, డిఆర్డిఎ పి.డి విద్యాసాగర్, డిపిఓ వేంకటేశ్వర వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి మీనాక్షి, సెట్విస్ సిఈఓ ప్రసాదరావు, ఎన్వైకె యూత్ కోఆర్డినేటర్ ఉజ్వల్, సూపరెంటెండెంట్ రామారావు, క్రాంతి తదితర అధికారులు, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, చీఫ్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ క్యూ 6 బెర్త్ అభివృద్ధికి పనులను అప్పగించిన విశాఖ పోర్టు

(మొదటి పేజీ తరువాయి)

సామర్థ్యం కలిగిన హార్బర్ మొబైల్ క్రేన్ మరియు 150 టన్నుల మొబైల్ హాపర్ లతో పాటు క్రేన్ లు లోడర్స్, ట్రక్స్, పోర్క్ లిఫ్ట్ వంటి ఇతర పరికరాలు అందుబాటులోనికి వస్తాయి. 66.12 కోట్ల విలువైన ఈ ఆధునీకరణ పనుల వల్ల ఈ క్యూ 6 బెర్త్ అన్ని రకాల సరుకు రవాణా చేసే సామర్థ్యంతో పాటు ఏడాదికి 2.62 మిలియన్ మెట్రిక్ సరుకును రవాణా చేసే సామర్థ్యానికి చేరుకోనుంది.బెర్త్ ను ఆధునికరించడం ద్వారా 50000 డిడబ్యూ టి సామర్థ్యం, 200 మీటర్ల పొడవు 32 మీటర్ల భీమ్, 11.50 మీటర్ల డ్రాఫ్ట్ తో... నౌకలను హ్యాండిల్ చేసే అవకాశం కలుగుతుంది. హార్బర్ మొబైల్ క్రేన్ ఏర్పాటుతో కలిపి అన్ని పనులు పూర్తి చేసేందుకు పనులను అప్పగించిన నాటి నుంచి 15 నెలలలో సదరు సంస్థ పూర్తి చేయాల్సి ఉంటుంది. 30 ఏళ్ల వరకూ ఈ బెర్త్ నిర్వహణ సదరు సంస్థ పర్యవేక్షిస్తుంది.ఈ బెర్త్ ను అభివృద్ధి చేయడం ద్వారా 100 మందికి నేరుగా మరికొంత మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి శ్రీ టి వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు

# అనకాపల్లి అందాలపల్లిగా మార్చడమే నా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అనకాపల్లి పట్టణంలో కొత్తూరులో 88.86 లక్షల రూపాయల కోల్ ఇండియా లిమిటెడ్ సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించనున్న డిజిటల్ లైబ్రరీకి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. 257. 60 లక్షలతో చేపట్టిన వై జంక్షన్ నుంచి సుంకరమెట్ట వరకు రోడ్డు విస్తరణ సెంట్రల్ మీడియం పనులను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. మిరియాల కాలనీలో 38 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్సిసి కల్వర్టరును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తున్నామని, ఇందులో భాగంగానే సుమారు 15 కోట్ల రూపాయలు విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలో తీసుకువచ్చేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు స్వాగతిస్తున్నారని వారంతా జగన్మోహన్ రెడ్డి పక్షాన ఉన్నారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. జిల్లా కేంద్రమైన అనకాపల్లిని అందాల నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విశాఖ నగరంలోని పార్కులకు దీటుగా అనకాపల్లిలో కూడా అందమైన పార్కులను నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపిపి గొర్లి సూరిబాబు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, బల్లిబాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ పెద్దిశెట్టి గోవింద్, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**అక్కిరెడ్డిపాలెం గ్రామంలో...**

సుమారు 30.50 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అక్కిరెడ్డిపాలెం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ డైరెక్టర్ నారపిన్ని ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ మామిడి దనలక్ష్మి, మాజీ సర్పంచ్ బోయినపల్లి వెంకటరావు, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు రాజశేఖర్, నాయకులు అక్కిరెడ్డి శ్రీనివాస్, శ్రీను, గోవింద్, శ్రీనివాసరావు, పాకలపాటి సీతారామ రాజు, తామర్లరాజు, సీరంశెట్టి నాగరాజు, పాకలపాటి కృష్ణంరాజు, బలిరెడ్డి సూరిబాబు, కోరుకొండ దుర్గారావు, బోడి గోవింద, సలాపు నంది, సలాపు శ్రీను, శలాపు సన్యాసిరావు, సలాపు దేముల్లనాయుడు, బోండా అప్పారావు, కణితి గణేష్, పెదపాటి సంతోష్ కుమార్, అక్కిరెడ్డీ మహాలక్ష్మి నాయుడు, రేవెల్ల గోపి, అరిపాక సురేష్, గొట్టిముక్కల సూర్యనారాయణ రాజు, గొక్కర్లపాటి పేద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**మాకవరం గ్రామంలో...**

మాకవరం గ్రామంలో మార్టూరు గ్రామం రోడ్డు నుంచి మాకవరం గ్రామం వరకు డిఎంఎఫ్ నిధులు 50 లక్షల రూపాయలతో 1.4 కిలోమీటర్ల మేర నిర్మించనున్న తారు రోడ్డుకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొయ్యా గంగా భవాని, నాగులపల్లి కృష్ణ, నమ్మి గోవింద, రావి బాబులు దొర, రావి బాబురావు, మాజీ ప్రెసిడెంట్ నీటిపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**బౌలువాడ గ్రామంలో....**

గ్రామ పరిధిలోని రావుగోపాలరావు కాలనీలో మండల పరిషత్ నిధులు 18 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఇదే గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 25. 80 లక్షల రూపాయలతో నిర్మించిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 23.94 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు మజ్జి వెంకట అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మజ్జి లక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ గౌరీ రామకృష్ణ, బి ప్రసాద్, కన్వినర్ ఎమ్ కన్నారావు, ఎమ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**తుమ్మపాల గ్రామంలో....**

రూ.కోటి 98 లక్షల 50 వేలతో తుమ్మపాలలో అభివృద్ధి పనులు ప్రారంభం. తుమ్మపాల మేజర్ పంచాయతీ పరిధిలో రూ. కోటి 98 లక్షల 50 వేలతో అభివృద్ధి పనులు శుక్రవారం మంత్రి గుడివాడ అమర్నాథ్ చేతుల మీదుగా ప్రారంభించారని గ్రామ సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 35 లక్షలతో గ్రామ సచివాలయం భవనం, మండల పరిషత్ నిధులు 12 లక్షలతో అంబేద్కర్ ఎస్సీ కాలనీలో అంగన్వాడీ కేంద్రం, పంచాయతీ నిధులు 4 లక్షలతో పంచాయతీ పార్క్, మండల పరిషత్ నిధులు 23 లక్షలతో వేణుగోపాలస్వామి గుడి అభివృద్ధి, 15 వ ఆర్థిక సంఘం నిధులు 19.50 లక్షలతో వేణుగోపాల్ గుడి దగ్గర సిమెంట్ రోడ్ నిర్మాణం, పంచాయతి నిధులు 4 లక్షలతో కంచరవీధిలో సిమెంట్ రోడ్ నిర్మాణం, గ్రామ పంచాయతీ నిధులు 4 లక్షలతో సచివాలయం 2 పరిధిలోని కొబ్బరి తోటలో సిమెంట్ కాలువ( సీసీ డ్రైన్) నిర్మాణం, 15 వ ఆర్థిక సంఘం, గ్రామ పంచాయతి మ్యాచింగ్ గ్రాంట్ నిధులు 17 లక్షలతో అంబేద్కర్ నగర్లో సిమెంట్ కాలువ నిర్మాణం తదితర అభివృద్ధి పనులు సుమారు ఒక కోటి 98 లక్షల 50 వేల రూపాయలతో తుమ్మపాలలో అభివృద్ధి వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పరుగులు పెడుతుంది అన్నారు. పంచాయతీ ఈఓ వి ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విల్లూరి సూర్య కుమారి చంద్ర శేఖర్, ఎంపిటిసి పన్నీరు వెంకటలక్ష్మి, వడ్డాది అశోక్, చంటి, పంచదార్ల కన్నబాబు, పడాల గణపతి, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుబండి సత్యనారాయణ, రైతు సంఘం నాయకులు పీలా బుజ్జి, వార్డు మెంబర్లు తర్రా సత్యారావు, చదరం చిన్నా, గోంతిన శ్రీను, వెలగా నూకరత్నం, రవ్వా శ్రీను, జెర్రిపోతుల శ్రీలక్ష్మి, పట్నాల రాజేశ్వరి, అంగులూరి సత్యనారాయణ, వాయిబోయిన నాగరాజు, కొణతాల చంటమ్మ, వైస్ ప్రెసిడెంట్ రామారావు, మాజీ పీఏసీఎస్ ఛైర్మెన్ పీలా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ స్టేడియంలో...**

రూ. 49. 82 లక్షల రూపాయలతో నిర్మించనున్న వ్యాయామ కళాశాలకు శంకుస్థాపన చేశారు. అలాగే ఎన్టీఆర్ స్టేడియంలో 25 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న బాస్కెట్బాల్ కోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే ఎన్టీఆర్ మహిళా క్రీడాకారుల దర్మేటరీ ప్రాంగణాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.

**శాంతి పార్క్ ప్రారంభం.**

82 వార్డులో ఎంపి లాడ్స్ నిధులు 10 లక్షలు, జీవీఎంసీ నిధులు 72.63 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన ఓపెన్ ఎయిర్ థియేటర్, పిల్లల పార్కును మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో చక్కటి ఆట పరికరాలతో నడుమ శాంతి పార్క్ పట్టణంలోని పిల్లలకు అందుబాటులోకి వచ్చింది.

# జనసేనానికి బీసీలు అంటేచిన్న చూపా..?

(మొదటి పేజీ తరువాయి)

స్థానం సంపాదించి వాళ్ళ మార్కు రాజకీయాలు మొదలుపెట్టారని జనసైనికులు అంటున్నారు.విజయనగరం జిల్లా లో జనసేన వైపు ఎందరో నాయకులు కి చూపు ఉన్నప్పటికి, స్థానిక నాయకులు కాకపోవడంతో, నలుగురు ని కలుపుకుని వెళ్ళే తత్వం లేకపోవడం తో పార్టీ ఎదుగుదల ఆగిందనే చెప్పాలి. సరిగ్గా అప్పుడే ప్రజారాజ్యం పార్టీ ని ఒంటి చేతితో జిల్లా లో బలంగా నాటిన గురాన అయ్యలు జనసేన లో చేరడం జరిగింది. రాజకీయ నేపథ్యం తో పాటూ ఆర్థికంగా బలం. అంగబలం జిల్లాలో మంచి పేరు ఉండడం వలన జనసేన పార్టీ కి మంచి రోజులు వచ్చినట్టు కనిపించాయి. అయితే తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన అయ్యలు కి పార్టీ లో సరైన గుర్తింపు ఇవ్వలేదనే చెప్పాలి. పార్టీ లో చేరిన నాటి నుండి ఏదో ఒక కార్యక్రమం చేసినప్పటికీ, పాలిష్డ్ రాజకీయాలు చెయ్యడం రాని కారణంగా అయ్యలు కి పార్టీ లో ఏ పదవి రాలేదని బహిరంగ రహస్యం. వై.సి.పీ లో సమన్వయ కర్త గా పనిచేసిన అనుభవం తో పార్టీ లో చేరినా తగిన గుర్తింపు రాలేదని అందుకు కారణం జనసేనాని వరకు ఆయన చేస్తున్న కార్యక్రమాలు వెళ్ళకపోవడం ఒక కారణం అని జిల్లా లో ఉన్న ఆయన అనుచరులు చెవులు కొరుక్కుంటున్నారు. ఇంతలో మాజీ మంత్రి పడాల అరుణ పార్టీ లో కి చేరడం జరిగింది. ఆమెకు గజపతినగరం సీటు ఇప్పిస్తామని కొందరు నమ్మబలికి అమెను పార్టీ లో కి తీసుకుని వచ్చారని వినికిడి. అయితే ఆమెకి పి.ఏ.సి సభ్యులు గా పదివి ఇచ్చి, పక్కన కూర్చోపెట్టేశారు ని ఆమె అనుచరులు గుసగుసలాడుకుంటున్నారు. అంతే కాకుండా కోట్ల సుగుణాకర రావు కి కూడా ఇలాంటి హామీ నే ఇచ్చి నాదెండ్ల మనోహర్ వద్దకు వరకు తీసుకుని వెళ్ళినా, పార్టీ లో లోపాలు గమనించి ఆయన తెదేపా లో చేరడం గమనార్హం. విజయనగరం జిల్లా లో బీసీలు ఎక్కువగా ఉన్నప్పటికీ, జనసేనాని చేసిన నినాదం స్థానికతకు, థామాసా పద్దతిలో సీట్లు కేటాయింపు విషయం లో మాత్రం ఎందుకు వెనుకకు వెళుతున్నారని అన్న ప్రశ్న జనసైనికల లో ఉంది. ఒక పక్క జిల్లా లో బీ.సీ నినాధం బలం గా ఉన్నా ఎందుకు విజయనగరం వైపు జనసేనాని చూడడం లేదు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. పార్టీ కార్యాలయం లో కొందరు కొందరికి తాయిలాలు విజయనగరం లో స్థానిక విజయనగరం నియోజకవర్గం లో బిసీ లు ఎక్కువగా ఉన్నప్పటికీ కేటాయింపుల లో మాత్రం బిసీలు కి మొమ్మాటికి అన్యాయం జరుగుతూనే ఉంది.జిల్లా లో జనసేన గెలిచే మొదటి స్థానం విజయనగరం నియోజకవర్గం అయినప్పటికీ ఎందుకు జనసేనాని పట్టించుకోకుండా ఉన్నారో తెలియక అయోమయ స్థితిలో జనసైనికులు ఉన్నారు. జిల్లా లో బిసీలు కి జనసేన తరపున కనీసం ఒక్క సీటైనా కేటాయించని ఎడల జిల్లాలో ఉన్న జనసైనికులు ఎలా దినిని స్వీకరిస్తారో వేచి చూడాలి

# నక్కపల్లి ఎస్ఐగా గఫూర్



**నక్కపల్లి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** నక్కపల్లి ఎస్ఐగా గఫూర్ నియమితులయ్యారు. శ్రీకాకుళంలో పనిచేస్తున్న ఆయన్ని నక్కపల్లికి బదిలీ చేశారు. గతంలో పనిచేసిన విభీషణరావును ఎస్. రాయవరానికి బదిలీ చేశారు. ఆ తరువాత నక్కప ల్లి మండలాన్ని సర్కిల్‌గా చేయడంతో సీఐగా అంబటి విజయ్ కుమార్ బాధ్య తలు చేపట్టారు. తాజాగా నక్కపల్లి ఎస్ఐగా గఫూర్ ను నియమించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. నక్కపల్లి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని చెప్పారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

## ఎస్సై అమ్మనరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు హెచ్చరించారు. గరుగుబిల్లి సమీపంలో శుక్రవారం ఎస్సై అమనరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా పలువురు వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ ను నిర్వ హించారు. ఈసందర్భం గా ఎస్ఐ అమ్మనరావు మాట్లా డుతూ మద్యం సేవించి వాహ నాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరుగు తుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్న విషయ మును గుర్తుంచు కోవాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులపై చర్యలు తప్పవని ఈ సందర్భముగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ ఎన్ ఈశ్వరరావు, జి రాము, తదితరులు ఉన్నారు.

# సంఘాల మద్దతుతో ప్రాంతీయ కార్యాలయం ఎదుట ఒక్క రోజు సమ్మె

**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఉద్యోగుల సంఘం ఉద్యమ కార్యాచరణ మేరకు, పలు న్యాయపరమైన డిమాండ్లను సాధించుకునే క్రమంలో అలుపెరగని పోరాట పటిమతో మరియు స్ఫూర్తివంతమైన నాయకత్వ విలువలతో అన్ని గ్రామీణ బ్యాంకుల ఉద్యోగుల మరియు అధికారుల సంఘాల సభ్యులతో తేది 19.12. 23న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా మొదలు, తేది 09.01.24న యూనిట్ లెవెల్ ధర్నాను అన్ని గ్రామీణ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల ముందు వందల సంఖ్యలో ధర్నా నిర్వహణ, తేది 16.02.24న స్టేట్ లెవెల్ ధర్నాను ఇందిరా పార్క్, హైదరాబాదు నందు పెద్ద ఎత్తున ధర్నా మరియు నేడు అనగా తేది 23.02.24న పిలుపు మేరకు దేశంలో ఉన్న 43 గ్రామీణ బ్యాంకు ఉద్యోగ సంఘాల సభ్యులు ఒక్క రోజు సమ్మె ప్రక్రియ లో భాగంగా నేడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు విజయనగరం రీజియన్ సంఘాల మద్దతుతో ప్రాంతీయ కార్యాలయం ఎదుట, వందల సంఖ్యలో సభ్యులు పాల్గొని నిరసన గళం వినిపించారు. మహిళలు సైతం స్లోగన్స్ చెప్తూ, తమ నిరసనను తెలియజేశారు. అనంతరం హిమగిరి థియేటర్ వద్ద గల ప్రాంతీయ కార్యాలయాధికారి రాజు గారికి మెమోరాండంను సమర్పించారు. నేటి దేశ వ్యాప్త సమ్మెలో లక్ష మంది ఉద్యోగులు మరియు అధికారులు పాల్గొనగా, 22 వేల శాఖలు తెరవకపోవడంతో, 40 కోట్ల మంది ఖాతాదారుల సేవలకు అంతరాయం కలిగింది. ఈ నిరసన




కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీ గంటా అప్పలనాయుడు ,వర్కింగ్ ప్రెసిడెంటు ఫణి కుమార్ సుదర్శన మరియు ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మధుసూధన రావు మరియు ఉభయ సంఘాల ప్రాంతీయ కార్యదర్శులు అంబటి దుర్గ మరియు వెంకటేశ్వర రావు, పలువురు సీనియర్ కామ్రేడులు, మహిళామణులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయడం జరిగింది.

# దివంగత కేంద్ర ఎర్రన్నాయుడు ఆశయాసాధనకు కృషి చేయాలి

## మండల టిడిపి అధ్యక్షులు భాస్కర్ గౌడ్

**మెలియాపుట్టి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** దివాంగత కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడు ఆశయాసాధనకు కృషి చేయాలని మండల టిడిపి అధ్యక్షులు భాస్కర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు 67వ జయంతి సందర్భంగా కోసమాల గ్రామంలో ఎర్రన్నాయుడు విగ్రహం వద్ద మండల టిడిపి కార్యకర్తలు తో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు విశేష కృషి చేశారన్నారు. టిడిపి హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని ఆఫ్షోర్ రిజర్వాయర్ ఒక ఉదాహరణ అన్నారు. సిక్కోలు వానిని పార్లమెంట్లో వినిపించి జాతీయస్థాయిలో జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసిన మహనీయుడు అని కొనియాడారు. వెనుకబడిన వర్గాల నుంచి ఎన్నికైన ఎర్రన్నాయుడు కేంద్ర మంత్రిగా రాష్ట్ర అభివృద్ధిలోనూ ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారంలో ఎనలేని సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉర్లానా వసంత్ రావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పడాల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ నవలాపురం రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు కృష్ణారావు మాస్టారు, తెలుగుదేశం



పార్టీ మహిళా అధ్యక్షులు బూర్ల లలిత కుమారి, పద్ద పద్మాపురం సర్పంచ ప్రతినిధి మాలతి శ్రీధర్, లింగపురం సర్పంచ్ ప్రతినిధి రవ్వల గణపతి రావు, అంకడాల వేణుగోపాలరావు, సిరిపురం వెంకట్రావు, కదంబాల పైడిరాజు, మండల ఎల్లం నాయుడు, ఓటుకుళ్ల చక్రి, పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# తీర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు



**పాయకరావుపేట, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** మాఘ పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానానికి విచ్చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీర ప్రాంతాలైన పెంటకోట,కొర్లయ పేట,రాజానగరం గజపతినగరం,అలాగే నక్కపల్లి,ఎస్.రాయవరం మండల తీరప్రాంతాల్లో లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెరైన్ సీ.ఐ డి వి జె రమేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాయకరావుపేట సీ.ఐ అప్పలరాజు,నక్కపల్లి రూరల్ సీ.ఐ కే.అప్పన్న,నక్కపల్లి సి.ఐ ఏ.విజయకుమార్, ఎస్.ఐ విభూషణరావు,మెరైన్ ఎస్.ఐ ఎన్. శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# పాచిపెంట హై స్కూల్లో విద్యార్థుల కొట్లాట

**పాచిపెంట, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 9వ తరగతి విద్యార్థి పై 10వ తరగతి విద్యార్థులు దాడికి దిగడంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. హై స్కూల్ ఉపాధ్యాయులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సాలూరు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, పాచిపెంట ఎస్ ఐ పి నారాయణరావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి హుటాహుటినా వచ్చి గంధరం గోళం సృష్టిస్తున్న విద్యార్థులను కొల్లగొట్టి 9వ తరగతి విద్యార్థులు కొంతమంది, 10వ తరగతి విద్యార్థులు కొంతమందిని స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే విద్యార్థుల మధ్య తగాదా ఎలా వచ్చిందంటే తొమ్మిదవ తరగతి విద్యార్థి లెంక ప్రవీణ్ స్కూల్ సమయం 4 గంటల ప్రాంతంలో సాయంత్రం పూట ఆడుతుండగా అతడు ఆడుతున్న బాలు 10వ తరగతి విద్యార్థుల మధ్యకు వెళ్ళింది. అది చూసిన విద్యార్థులు మాకు బాలు తగిలిందని వెంటనే ఆ కుర్రాడు పైకి మూకుమ్మడిగా వెళ్లి కొట్లాటకు దిగారు. ఆ సంఘటనలో ప్రవీణ్ కుమార్ కు దెబ్బలు తగిలాయని అక్కడ విద్యార్థులు చెబుతున్నారు. విద్యార్థుల మధ్య కొట్లాట తీవ్ర స్థాయికి చేరడంతో అక్కడ చూస్తున్న ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హైమా, మిగతా ఉపాధ్యాయులు అంతా కలిసి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సాలూరు సీఐ బాలకృష్ణ, ఎస్ ఐ పి నారాయణరావు హై స్కూల్ కు చేరుకుని వారిని శాంతపరచి స్థానిక శాంతి భద్రతల దృష్ట్యా 10వ తరగతి విద్యార్థులను కొంతమందిని, 9వ తరగతి విద్యార్థులు కొంతమందిని స్థానిక పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటువంటి తగాదాల వల్ల మీ బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని ఇకపై ఇలాంటి తగాదాలు రాకూడదని విద్యార్థులకు హెచ్చరించారు. ఇదిలా ఉండగా తన కుమారుడు పై దాడి చేసిన విద్యార్థులపై తగు చర్యలు తీసుకోవాలని తగు న్యాయం చేయాలని బాధితుడైన ప్రవీణ్ కుమార్ తల్లిదండ్రులు లెంక అచ్చుత, పెదనాన్న వెంకట్రావు తదితరులు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు.

# బోల్ట్ వ్యూహాత్మక రిటైల్ విస్తరణ

మేజర్ న్యూస్, విశాఖపట్నం :




సరికొత్త సాంకేతికతలను అర్థం చేసుకొని విన్నూతమైన ఉత్పత్తులను లాంచ్ చేసి యువతను మెప్పించిన బోల్ట్ ఆంధ్రప్రదేశ్. తెలంగాణ మార్కెట్లకు పంపిణీదారు అయిన డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో బాగస్వామ్యం కుదుర్చుకుందని మీడియా ప్రతినిధి తెలిపారు. దీని ద్వారా వ్యూహాత్మక రిటైల్ విస్తరణ ప్రణాళికాల్లో బోల్ట్ సంచలనాలు సృష్టించేందుకు స్టిమైందని తవ ఆఫ్ లైన్ రిటైల్ నెటవర్క్ దక్షిణాదిలో మరింత బలమైన శక్తిగా మార్చి ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు.

# వేగంగా స్పందన సమస్యలు పరిష్కారం

## జిల్లా అధికారులు స్పందనకు హాజరు కావాలి
## 110 వినతులు స్వీకరణ
## అల్లూరి జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత





పాడేరు, ఫిబ్రవరి 23,మేజర్ న్యూస్ :వేగంగా జగనన్నకు చెబుదాం స్పందన సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ భావనా విశిష్ట, ఐటిడిఏ పి. ఓ . వి. అభిషేక్ లతో కలసి ఐటిడిఏ సమావేశ మందిరంలో లో శుక్రవారం నిర్వహించిన స్పందనలో వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 110 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులు, తాగునీటి సదుపాయాలు కోసం అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా అధికారులు నిర్దేశించిన సమయానికి స్పందనకు హాజరు కావాలన్నారు. రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వినతులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. ఓ, లక్ష్మణ మూర్తి, ఎన్డీసిలు వి. వి. ఎస్.శర్మ, భవానీ, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు డి. వి. ఆర్ . ఎం.రాజు, కె.వేణుగోపాల్, జిల్లా పంచాయతీ అధికారి కొండల రావు, డి. ఎల్. పి. ఓ. పి. ఎస్. కుమార్, ఎల్. డి. ఎం. ఎన్.రవి తేజ తదితరులు పాల్గొన్నారస్పందనలో స్వీకరించిన వినతులు కొన్నిఅరకు వ్యాలీ మండలం పెదలబుడు పంచాయతీ శరభగుడ గ్రామ స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని పెదలబుడు ఎంపిటిసి దురియా ఆనంద్ కుమార్ వినతి పత్రం అందజేసారు.్న పెదబయలు మండలం కుంతుర్ల గ్రామ పంచాయతీ శ్రీపురం గ్రామం జంక్షన్ నుండి జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయతీ చేరువీధి వరకు మట్టి రోడ్డు నిర్మించాలని కె. రాంబాబు, బి. క్రిష్ణ పడాల్ తదితరులు వినతిపత్రం సమర్పించారు పెదబయలు మండలం పెదకోడాపల్లి గ్రామ సచివాలయం భవనం త్వరితగతిన పూర్తి చేయాలని, పాడేరు మండలం చింతల వీధి జంక్షన్ నుండి పెదబయలు మండలం గలగండ వరకు రహదారి విస్తరించాలని పాంగి ప్రసాద్ వినతి పత్రాలను అందజేసార పెదబయలు మండలం కుర్తాడ గ్రామం నుండి బూరుగు వీధి వరకు రోడ్డు నిర్మించాలని పేర్కొన్నారు. బొండపల్లి సర్పంచ్ జి. మత్స్యరాజు వినతి పత్రంల పాడేరు మండలం చింతల వీధి పంచాయతీ నడింవీధి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు వి. మంగమ్మ, కె. కొండమ్మ తదితరులు వినతి పత్రం సమర్పించారుహుకుంపేట మండలం తడిగిరి, తాడేపుట్టు, తీగల వలస, జర్రకొండ, పెదబయలు మండలం ఇంజరి, గ్రామాలకు ఉపాధి హామీ పథకంలో రోడ్లు నిర్మించానని సంబంధిత బిల్లులు విడుదల చేయాలని కాంట్రాక్టర్ ఎ. నాగ భూషణం వినతి పత్రంలో కోరారు భాషా వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని భాషా వాలంటీర్లు వినతి పత్రం సమర్పించగా ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తా మన్నారు. పి.వి.టి.జిలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించాలని భాషా వాలంటీర్లకు సూచించారు

## 26 నుండి ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలు 2024
### ఎల్.డి.ఎం. ఎన్.రవితేజ వెల్లడి



పాడేరు, ఫిబ్రవరి 23,మేజర్ న్యూస్ :రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈనెల 26వ తేదీ నుండి ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలు 2024ను నిర్వహిస్తున్నామని ఎల్. డి. ఎం. ఎన్.రవి తేజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలి య జేసారు. ఆర్థిక అక్షరాస్యతా వారోత్స వాలను వచ్చే నెల 1 వతేదీ వరకు కొన సాగుతాయని చెప్పారు. హుకుంపేట, పెదబయలు మండలాలలోని ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులకు ఆర్థిక అక్షరా స్యతపై అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్థినీ , విద్యార్థులకు బ్యాంకుల వలన ఉపయోగాలు, అవసరాలు, , డిజిటల్ బ్యాంకింగ్ పొదుపు పై అవగాహన కల్పిస్తామన్నారు. విద్యార్దులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు.

## గొల్ల బాబురావుకు ఘన స్వాగతం పలికిన వైసీపీ నాయకులు



పాయకరావుపేట ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై నగరానికి తిరిగి వస్తున్న సందర్భంగా విశాఖ విమానాశ్రయములో ఆయనకు ఉమ్మడి విశాఖ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు ఆధ్వర్యంలో పాయకరావుపేట వైసిపి నాయ కులు ఘన స్వాగతం పలికారు.గొల్ల బాబురావు కి స్వాగతం పలికేందుకు పాయకరావుపేట నుంచి సుమారు 25 కారులలో వైసిపి నాయకులు విశాఖ విమానాశ్రయానికి తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయి బాబా,జడ్పిటిసి లంక సూర్యనారా యణ,పాయ కరావుపేట ఉప సర్పంచ్ జగతా శ్రీను,ఇసరపు తాతారావు,చోడిపిల్లి శ్రీను, దేవవరపు రాజేష్ ఖన్నా,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ మంజూరు చేయరూ..



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- మండలంలోని రంగిలిసింగి పంచాయతీ కేంద్రానికి చెందిన కిల్లో ముక్త అనే వితంతువుకు పింఛన్ మంజూరు కాకపోవడంతో పలు ఇబ్బందులు పడుతుంది. ఆమె భర్త గత ఏడాది క్రితం మృతి చెందగా వితంతు పెన్షన్ కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు పింఛన్ మంజూరు కాలేదు. రేషన్ కార్డులో చనిపోయిన ఆమె భర్త పేరు డిలీట్ చేస్తే తప్ప పించను మంజూరు కాదని అధికారులు చెప్తున్నారని, స్థానిక సచివాలయానికి వెళ్లి చనిపోయిన భర్త పేరు డిలీట్ చేయాలని అడిగిన ఇప్పటివరకు డిలీట్ చేయడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పాడేరు సబ్ కలెక్టర్ కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా ఇప్పటికీ పింఛన్ మంజూరు కావడం లేదని ఆమె చెప్పారు. తక్షణమే సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని ఆమె కోరుతున్నారు.

### పశుసంవర్ధక శాఖ
## జిల్లా డైరెక్టర్‌గా శ్రీరాములు



డుంబ్రిగుడ మేజర్ న్యూస్:-మాజీ జెడ్పిటిసి , వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు మండ్యాగురు శ్రీరాములును అల్లూరి జిల్లా పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. స్థానిక అరకు ఎమ్మెల్యే పాల్గుణ శుక్రవారం మండల కేంద్రంలో సందర్శించి ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి సాల్వలు కప్పి , పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్లకు ఉన్నత పదవులు కల్పించడమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. 1981 నుండి రాజకీయ రంగ ప్రవేశం ద్వారా రెండు పర్యాయాలు సర్పంచ్ గా, 2004లో రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జెడ్పిటిసిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసి 2014లోనూ మరోమారు జెడ్పిటిసిగా ఎన్నికై నియోజకవర్గంలోని సీనియర్ నాయకులుగా గుర్తింపు కలిగిన మండ్యాగురు శ్రీరాములుకి ఇటువంటి ఉన్నత స్థాయి జిల్లా పదవులు దక్కడం సంతోషకరమని ఎమ్మెల్యే కొనియాడారుఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, కించుమండ ఎంపీటీసీజి విజయ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి మండ్యాగురు కుజ్జమ్మ, సీనియర్ నాయకులు కృష్ణారావు, బాక సింహాచలం, చిరంజీవి, డైరెక్టర్ సొర్రు, నియోజకవర్గ నాయకులు బి మోహన్ రావు,, శెట్టి గోపాల్, నర్సింగరావు, సునీల్, పాల్గొన్నారు,

# మార్చి 3 న పల్స్ పోలియో విజయవంతం చేయండి

## 1.16 లక్షల పిల్లలకు పోలియో చుక్కలు టార్గెట్
### జిల్లా కలెక్టర్ వి విజయ సునీత



పాడేరు, ఫిబ్రవరి 23,మేజర్ న్యూస్ :మార్చి మూడవ తేదీ ఆదివారం నాడు సున్నా నుండి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమం అనంతరం ఆమె పల్స్ పోలియో గోదాపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 1,15,860 మంది సున్నా నుండి ఐదు సంవత్సారాల వయసు పిల్లలు ఉన్నారని అంచనా వేయడం జరిగిందని, వారందిరికీ శత శాతం పోలియో చుక్కలు వేయాలని సూచించారు. జిల్లాలో 4252 గ్రామాలలో 352 సబ్ సెంటర్లు ఉన్నాయని, 2402 పోలియో బూత్ లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అందుకు గాను 3723 ఇంటి ఇంటి బృందాలు ఏర్పాటు చేసామని, 77 సంచార వాహనాలు కేటాయించామని, 21 ట్రాన్సిట్ బృందాలు ఏర్పాటు చేసామని తెలిపారు. 9608 వేక్షినేటర్లను, 268 మంది సుపెర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. ఇందులో అందరు ఎఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడివర్కర్లు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆదేశి0చారు .ఈకార్యక్రమంలో జేసి భావన వశిస్ట్, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, డిఆర్ఓ లక్ష్మణ మూర్తి, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాష, ఎస్డిసి వివిఎస్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పథకంతో యువత భవిష్యత్తుకు గ్యారంటీ

## యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమే.
### పాడేరు నియోజకవర్గం
### టీడీపీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



పాడేరు,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీ యువగళం పథకంతో యువత భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తుందని పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు శుక్రవారం ఆమె నివాస గృహమందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువతే మన దేశానికి బలం. దేశాభివృద్ధిలో, రాష్ట్రాభివృద్ధిలో వారి పాత్ర ఎంతో కీలకం. ప్రపంచంలోనే అత్యధిక శాతం మంది యువత ఉన్న దేశం మనదన్నారు.యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమే. అవినీతిని అంతం చేయాలన్నా, అభివృద్ధికి బాటలు వేయాలన్నా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నా యువతే కీలకంమన్నారు. మన రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం ఉద్యోగ ఉపాధి కావాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సైకిల్ గుర్తుపై వేసి మీ మొదటి ఓటు తో భారీ మెజారిటీతో గెలిపించి మన రాష్ట్రాన్ని కాపాడాలని ఆమె యువతకు విజ్ఞప్తి చేశారు.యువగళం పాదయాత్రలో భాగంగా రాష్ట్రమంతా తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్న నారా లోకేష్ రాష్ట్రంలో యువత పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని యువగళం పథకాన్ని టీడీపీ ప్రవేశపెట్టనుందన్నారు. 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు 'యువగళం నిధి' నుంచి నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి అందిస్తుందన్నారు. ఈ ఐదు సంవత్సరాల పరిపాలనలో వైసీపీ ప్రభుత్వం ఎటువంటి అరచక పాలన కొనసాగించిందో మనమందరం చూసామని యువత అంతా అన్యాక్రాంతం ఆయన పరిస్థితి నేడు నెలకొందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమేలి చిట్టి బాబు లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి

## ఆదివాసి స్పెషల్ డిఎస్సి పై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినేన్స్ జారీ చేయాలి
## జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో
## జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



పాడేరు,ఫిబ్రవరి 23,మేజర్ న్యూస్ :ఆదివాసి స్పెషల్ డిఎస్సి పై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసి జీవో నెంబర్ 03 ను చట్టబద్ధం కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన. ధర్మానపడాల్. ఆదివాసి డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ బత్తిరి నరేష్ .ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. కృష్ణారావు .హుకుంపేట ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు పి లింగమూర్తి .ఆధ్వర్యంలో పాడేరు ఐటిడిఏ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ 6100 పోస్టుల్లో ఇందులో ఎస్టిలకు 1025 పోస్టులు కేటాయించాగా ,ఇందులో ఐదవ షెడ్యూల్ ఏరియాలో 500 పోస్టులు కేటాయించారని ఇందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం వలన ఆదివాసి ప్రాంతాలకు పాడేరులో 175 పోస్టులు గాను ఎస్టిలకు 7 పోస్టులు మాత్రమే. రంపచోడవరం .చింతూరు. ఏజెన్సీ ప్రాంతంలో 205 పోస్టులుగాను 10 పోస్టులు ఎస్టీలకు. సీతంపేట ఏజెన్సీ ప్రాంతంలో 35 పోస్టులుగాను 6 పోస్టులు మాత్రమే ఎస్టీలకు. కేఆర్ పురం ఐటిడిఏ పరిధిలో 70 పోస్టులు గాను 8 పోస్టులకు మాత్రమే ఎస్టీలకు కేటాయించారని .మొత్తం 500 పోస్టులు గాను 38 పోస్టులు మాత్రమే ఎస్టీలకు కేటాయించాడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తున్న జీవో నెంబర్ 3 ను సుప్రీంకోర్టు రద్దు చేయడంపై 2020 లో ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఆదివాసి గిరిజన సంఘం ఇలా 17 రివ్యూ పిటిషన్ న్లు సుప్రీంకోర్టులో దాఖలైవున్నప్పటికి . మరోపక్క ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులకు ఉద్యోగ రిజర్వేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఐదవ షెడ్యూల్ (2) ప్రకారం చట్టబద్ధత కల్పిస్తామని (టిఏసి) ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ లో తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన సంక్షేమ శాఖ సిఫార్సు చేసింది. ఈ తీర్మానాన్ని కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం గౌరవించలేదు .1/70 చట్ట ప్రకారం స్థిర నివాసానికి అనుమతి లేని వారు 2 శాతం మాత్రమే ఉన్న గిరిజనేతరులకు 95 శాతం పోస్టులు భర్తీ చేయడం .98 శాతం ఉన్న ఆదివాసుల కోసం కేవలం 5 పోస్టులు మాత్రమే కేటాయించడం తగదని,కావున ప్రభుత్వం వెంటనే జనరల్ డీఎస్సీ నోటిఫికేషన్ను పునర్ పరిశీలించి ఏజెన్సీ ప్రాంత ఆదివాసి నిరుద్యోగులకు భద్రత భరోసా కల్పించి ఉపాధ్యాయ పోస్టులకు భర్తీకి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి కోరడమైనది అన్నారు.

# ఏపీపీఎస్సీ వ్రాత పరీక్ష కు పటిష్ట బందోబస్తు

### - జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



అనకాపల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: జిల్లాలో రేపు ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో జరిగే గ్రూప్ 2, స్క్రీనింగ్ టెస్ట్(ఆబ్జెక్టివ్ టైప్) వ్రాత పరీక్ష కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో మొత్తం 33 సెంటర్లలో 10,627 మంది అభ్యర్థులు పరీక్ష రాయు నున్నారని అన్నారుఉదయం 9.30 గంటల నుండి వ్రాత పరీక్ష రాసే సెంటర్ లకు అభ్యర్థులను అనుమతిస్తారు. ఉదయం 10.15 గంటలకి ఒక నిమిషం దాటినా అభ్యర్థులను వ్రాత పరీక్షకు అనుమతించరు. పరీక్ష పూర్తయ్యేంతవరకు పరీక్షా కేంద్రం నుండి అభ్యర్థులు బయటకు వెళ్ళుటకు అనుమతించరు. ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావాలన్నారు. అభ్యర్థులు వెంట తెచ్చుకునే విలువైన సామాన్లు వారే సొంతంగా భద్రపరచుకోవాలన్నారు. వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించే నియమ నిబంధనలు పాటించాలి. సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వేయవలెను.144 సెక్షన్ అమల్లో ఉన్నందున, పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడడం నిషేధమన్నారు. అనకాపల్లి, చోడవరం, మాకవరపాలెం, నర్సీపట్నం మండలాల్లో గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం పోలీస్ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ట్రాఫిక్ ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

అభ్యర్థులకు ముఖ్య గమనిక.

పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, ఒరిజినల్ గవర్నమెంట్ అప్రూవ్డ్ ఐడి కార్డ్ తో మాత్రమే అనుమతించబడును.మంచినీటి సదుపాయం ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాగులు కానీ, మొబైల్ ఫోన్స్, ఇతర ఏ ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు కానీ పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించబడవు. వాటికి పూర్తి బాధ్యత అభ్యర్థులదని తెలియజేయుచున్నాము.అభ్యర్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్ కి, చెడు ప్రవర్తనకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్ ఫైర్ మీన్స్) యాక్ట్, 1997 అను చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడును

## అల్లూరి జిల్లా పేరు పెట్టడం కాదు

### ఆయన ఆశయాలగు తగ్గట్టు అభివృద్ధి చెయ్యాలి
### పాలకులు అల్లూరి పేరు విస్మరించినట్లు ఉంది-అల్లూరి సీతారామరాజు యువజన సంఘం



పాడేరు,ఫిబ్రవరి 23,మేజర్‌న్యూస్ :అల్లూరి సీతారామరాజు జిల్లా గా పాడేరు జిల్లాను విభజన అనంతరం నామకరణం చేయడం సంతోషమే..అల్లూరి సీతారామరాజు ఆశయాలకు తగ్గట్టు జిల్లా ను అభివృద్ధి చెయ్యాలని,పాలకులు అల్లూరి పేరును విస్మరిస్తున్నట్లు ఉందని అల్లూరి సీతారామరాజు యువజన సంఘం జాతీయ ప్రతినిధులు,పడాల. వీరభద్రరావు, కొత్తగుల్లి. సుబ్బారావు, ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ని సంఘ ప్రతినిధులు మర్యాదపూర్వక కలిసి పలు సమస్యలు, అల్లూరి పార్క్ అభివృద్ధి, స్వతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఆదరణ కరువు పై, ఆ కుటుంబంలకు చేయూత ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేసేక.. కొట్ట గుల్లి. సుబ్బారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పడాల. విరభద్రరావు, అల్లూరి యువ జన సంఘం జాతీయ ఉప అధ్యక్షులు కొట్టగుల్లి. సుబ్బారావు లు మాట్లాడుతూ... అల్లూరి ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధి ఏమాత్రం జరగ లేదని, పాలకులే సాపకులుగా వున్నారని, కనీసం అల్లూరి పార్కుల అభివృద్ధి కి నిధులు కేటాహించకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు.పార్కుల అభివృద్ధి పేరిట లక్షలాది రూపాయలు వేచిస్తున్నామని ప్రకటనలు చెయ్యడమే తప్ప ఎక్కడ అభివృద్ధి చేశారో చూపాలని సవాల్ విసిరారు. రంగులు పూసి నిధులు దారి మళ్లీస్తున్నారని ఆరోపించారు. విచారణ చెయ్యాలని చెప్పిన అధికార్లు స్పందించక పోవడం బాధాకరమని అన్నారు. సిగ్గు లేని పాలకులు అల్లూరి పేరు జిల్లా కు మా దయ వల్ల వచ్చిందని చెప్పడం ఎంత వరకు సబాబాని, వై ఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు లు ముఖ్యమంత్రులుగా ఉన్న పృడే ఈ పేరు గెజిట్ చేసారని గుర్తుచేశారు.రాజ మహేంద్రవరం లో ఉల్లితోట లో అల్లూరి సీతారామరాజు ఒకటవ తరగతి నుండి 6వ తరగతి వరకు విద్యానభ్య శించారాని అక్కడ అల్లూరి స్మారక చిన్నాగా చెయ్యాలని, ఆ పాఠశాలను అల్లూరి సీతారామరాజు పాఠశాలగా నామకరణం చెయ్యాలని కోరితే అభివృద్ధి కి నిధులు లేదని, అభివృద్ధి చేసేకా ఒక బ్లాక్ ని నామకరణం చేస్తామని మాట ఇచ్చారని గుర్తు చేశారు అంటే ఎక్కడ కూడా అల్లూరి కదా గాని రాబోయే తరాలకు తెలియ జేయక పోవడమే లక్ష్యంగా ఈ పాలకులు వ్యవహారిస్తున్నట్లు కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా పాలకులు స్పందించి అల్లూరి ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధి చేసి ప్రగతి పదంలో నడిపించాలని, అల్లూరి పార్కులు (కె డి పేట తో పాటు అనేక చోట్ల ఉన్న ) అభివృద్ధి చేసి ఉద్యనవనంగా తయారు చేసి టూరి స్టులు వచ్చేటట్లు చేయాలనీ కోరుతున్నా మన్నారు. ఈ కార్య క్రమానికి అల్లూరి యువజన సంఘం ప్రతినిధులు వరలక్ష్మి, క(రి. రామ రెడ్డి, పి వి సత్యనారాయణ రావు, ఆర్ వి ఎస్ రాజు, రవి ప్రకాష్ లతో పాటు స్థానిక సర్పంచ్ కొట్ట గుల్లి. ఉషారాణి, మాజీ ఎం పి పి వర్తన. పిన్నయ్య దొర తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉన్నత పాఠశాల వార్షికోత్సవం



దేవరాపల్లి, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ : మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆనంద డోలికలతో, ఉపాధ్యాయుల సమక్షంలో, ప్రధానోపాధ్యాయిని పి బీ టీ సుందరి అధ్యక్షతన ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థినీ విద్యార్థులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారిని ఉషా రాణి పదవ తరగతి విద్యార్థులని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని ఉద్బోధించారు. చక్కటి వాతావరణంలో "ఝాన్సీ రాణి "ఏకపాత్రావనయం ప్రదర్శించిన వంటకు త్రివేణిని, కోలాటం ప్రదర్శించిన జ్యోత్స్న శ్రీ గ్రూపును, భరతనాట్యం ప్రదర్శించిన భాను శరణ్యను, సామూహిక నృత్యాలు ప్రదర్శించిన హరిప్రియ వంశీ బృందాన్ని వారికి తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయ బృందాన్ని,విశిష్ట అతిథులుగా విచ్చేసిన పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ దాసరి సూర్యనారాయణ, బండారు దేవున్నాయుడు, ఆదిరెడ్డి సింహాచలనాయుడు, ఆదిరెడ్డి కన్నబాబు, గ్రామ పెద్దలు ప్రశంసించారు .ఈ కార్యక్రమంలో సుజాత, రామలక్ష్మి, రాము, రాంబాబు, పూర్ణిమ,సత్యవతి, సూర్య,మాధవి పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికి వైద్యం

డుంబ్రిగుడ మేజర్ న్యూస్:- జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో గిరిజనులందరికి అందుబాటులో వైద్యం అందుతుందని కండ్రుం పంచాయతీ సర్పంచ్, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు కేహరి చెప్పారు. మండలంలోని కండ్రం పంచాయతీ కేంద్రంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ముఖ్యమంత్రి జగన్ మంచి పథకాలను ప్రవేశ పెడుతూ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. శిబిరంలో పాల్గొన్న వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య నిపుణులు వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, వైద్య నిపుణులు విజయ్ కుమార్ ,స్థానిక వైద్యాధికారి పి రాంబాబు, అంబిక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్లమారమ్మ అమ్మవారి పండుగ పోస్టర్లను ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు పీలా గోవింద



అనకాపల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలోని పిసినికాడ పంచాయతీలోనీ బీఆర్టీ కాలనీ, రామాపురం కాలనీలో ఈ నెల 27వ తేదీన శ్రీ నల్లమారమ్మ అమ్మవారి పండుగ సందర్భంగా ఉత్సవ పోస్టర్లను మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ శు క్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ కమిటీ సభ్యులు అయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయము పరవాడ

**బహిరంగవేలం,మరియు టెండర్ ప్రకటనకు సవరణ**

పరవాడ గ్రామపంచాయతీ యొక్క మంగళవారపు సంత మరియు టెండర్ ప్రకటన తేదీ 28- 2- 2024 బుధవారం బదులు శుక్రవారం గా తేదీ 23.2.2024న సూర్య దినపత్రిక లో వచ్చిన ప్రకటనకు సవరణగా భావించి ఫిబ్రవరి 28వ తేదీ బుధవారం గా గుర్తించగలరు.

పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ పరవాడ

# ‘25న ఏపీపీఎస్సి గ్రూప్ - 2 పరీక్ష

### అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి
### ఏశిక్షణ కార్యక్రమంలో
### జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ ఆదేశాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సి) ఆదివారం నిర్వహించనున్న గ్రూప్ - 2 పరీక్షను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఏపిపిఎస్సి పరీక్ష నిర్వహణపై రూట్ ఆఫీసర్స్ (ఆర్వో), లైజన్ ఆఫీసర్స్ (ఎల్ఓ), చీఫ్ సూపరింటెండెంట్లకు(సిఎస్) శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఉదయం ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ సమన్వయాధికారిగా వ్యవహరించారుఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఈ నెల 25న గ్రూప్-2 పరీక్ష జరగనుందని, ఇందుకు జిల్లాలో 47,491 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 10.30గం.ల నుండి మధ్యాహ్నం 01.00గం.వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 29 మంది ఆర్వోలు,105 మంది ఎల్ఓలు,105 మంది సిఎస్ లను నియమించినట్లు పేర్కొన్నారుపరీక్షల



నిర్వహణలో ఆర్ఓ, ఎల్ఓ, సిఎస్ లు ప్రధాన భూమిక పోషించాల్సి ఉందన్నారు. ఈ సారి ఏపిపిఎస్సి కొత్తగా కొన్ని మార్పులను తీసుకు వచ్చిందని, వాటికి అనుగుణంగా అధికారులు నడుచుకోవాలని సూచించారు. ప్రతి కేంద్రంలో సిసి కెమెరాలు, ఫర్నిచర్, విద్యుత్, తాగునీరు వంటి ఇతర ఏర్పాట్లను సంబంధిత అధికారులు ముందుగానే పరిశీలించి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారుసీఎస్ లు ఉదయం 8.30 గం.ల్లోగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 10 ని.లకు ముందు ప్రశ్నపత్రాలను ఇన్విజిలేటర్లకు అందజేయాలని సూచించారు. పరీక్షలు ప్రారంభం నుంచి ముగిసే వరకు అత్యంత పారదర్శకంగా, పగడ్బ0దీగా నిర్వహించాలన్నారు.అభ్యర్థులకు పలు సూచనలు చేసిన జేసఅభ్యర్థులు తమతో పాటు ఎటువంటి బ్యాగులు, పర్సులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బుక్ లెట్లను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకు రావద్దన్నారు.పరీక్షా సమయానికి గంట ముందు కేంద్రంలోకి అనుమతిస్తారని , పరీక్ష సమయానికి 15ని.ల తర్వాత అనుమతించబోరని స్పష్టం చేశారు40% దాటిన దివ్యాంగులు తమతో సహాయకులను తీసుకురావచ్చుని, అయితే వారు డిగ్రీ కంటే తక్కువ విద్యను అభ్యసించిన వారై ఉండాలని పేర్కొన్నారుపరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్షా కేంద్రంను అభ్యర్థులు విడిచి వెళ్ళారాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఏపిపిఎస్సి డెప్యూటీ సెక్రెటరీ కె.వి.ప్రసాద్, అసిస్టెంట్ సెక్రెటరీ ఎన్.వి.సుబ్బయ్య, సెక్షన్ ఆఫీసర్ సుధాకర్ బాబు, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు డి. రవి, సిబ్బంది ఎ. సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో టిడ్కో గృహాలు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :పేదవాడి సొంతింటికల సాకారం కావాలి విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు కె ఎస్ ఆర్ నగర్లో 45వార్డు కార్పొరేటర్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్ ఆధ్వర్యంలో టిడ్కో గృహాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటికల సాకారం కావాలనే లక్షంతో ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు.విద్య, వైద్యం, ఉపాధి కి పెద్ద పేట వేసిన ముఖ్యమంత్రి పేదవాడు సొంత ఇల్లు కలిగివుండే విదంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేసారని అన్నారు.ఈ కార్యక్రమంలో 45వార్డు అధ్యక్షులు పైడి రమణ పద్మావతి,ఇతర అధికారులు,45వార్డు నాయకులు హరిపట్నాయక్,ఆది లక్ష్మీ, నాయుడు,నేపాల్ శ్రీను,సన్నీ,బాబూరావు,దుర్గా,గణపతి,మాత ఇసు,సతీష్,పైడి నాగరాజు, నరసరావు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది, లు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ డాక్టర్ శ్రీకాంత్‌కు డాక్టర్ భాలచంద్ర గోల్డ్ మెడల్ బహూకరణ



విశాఖపట్నం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్: నాసిక్ లోని మహారాష్ట్ర యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ 23వ స్నాతకోత్సవ వేడుకలో ఎం. ఎస్ (నేత్ర వైద్యం) లో మొదటి స్థానంలో నిలిచినందుకు విశాఖపట్నం, నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీకాంత్ శతగోపం డా.భాలచంద్ర గోల్డ్ మెడల్ అందుకున్నారని కె రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ (అడ్మిన్ అండ్ ఆపరేషన్స్ ), శంకర్ ఫౌండేషన్, వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ ను అభినందిస్తూ అతని కృషి అంకితభావం ఈ విద్యాపరమైన గుర్తింపుకు దోహదపడ్డాయని తెలిపారు.ఈరోజు నాసిక్ లో జరిగిన కార్యక్రమంలో మహారాష్ట్ర యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ లెఫ్టినెంట్ జనరల్ మాధురీ కనిట్కర్ (రిటైర్డ్) చేతుల మీదుగా డాక్టర్ శ్రీకాంత్ గోల్డ్ మెడల్ అందుకున్నారు.

## మసీదు నిర్మాణానికి నిధులు మేము తెచ్చాం

### - ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



ఆరిలోవ, ఫిబ్రవరి 23, (మేజర్ న్యూస్ ) జీవీఎంసీ, 13 వ వార్డు ఆరిలోవ కాలనీ చివరి బస్ స్టాప్ సమీపంలో ఉన్న ముస్లిం మసీద్ కు పై అదనపు అంతస్తుకు 2019 అప్పటి మా ప్రభుత్వంలో నిధులు అమలు జరిగాయని అయితే ఇప్పటి ఎంపీ ఎం వివి సత్యనారాయణ మైనార్టీ సెల్ ద్వారా నిధులు మేము రప్పించామంటూ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సిగ్గుచేటని ఆరిలోవ మసీదు వద్ద శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అన్నారు. అప్పుడు ప్రభుత్వం అమలు చేసిన జీవో కాపీ ను చూపించి రానున్న ఎన్నికల్లో ఓట్ల లబ్ధి కోసం ప్రజలను మోసం చేస్తున్నాడని పేర్కొన్నరు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు పాత్రకొండ ధర్మారావు, క్లస్టర్ 1 ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, యూనిట్ ఇంచార్జ్ వాడిసేలా శ్రీనివాసరావు, తదితరులు పాల్గున్నారు.

## 13వ వార్డు దారపాలెంలో భూ వివాదం

### హెచ్చరిస్తున్న సీఐ గోవిందరావు



ఆరిలోవ, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్ )జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలో గల దారపాలెం వద్ద గత మూడు రోజులుగా భూ వివాదం నెలకొంది. దారపాలెం బి. ఆర్ టి ఎస్ రోడ్డు ఆనుకుని ఉన్న 80 సెంట్లు స్థలాన్ని ఓ ఇద్దరు మధ్య వివాదం నెలకొనడంతో ఆరిలోవ పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆ స్థలంలో గేటు పెట్టడానికి ప్రయత్నిస్తుండగా ఎస్సై అడ్డుకొని దాన్ని తొలగించారు. సీఐ గోవిందరావు శుక్రవారం స్థలం పరిశీలించారు. ఇరువురు వద్ద ఉన్న స్థలం సంబంధించిన పత్రాలను స్టేషన్ కు తీసుకువస్తే తహసిల్దార్ కార్యాలయానికి పంపిస్తామని అన్నారు. కొత్తపల్లి గీత అనే వ్యక్తి నాయుడు, పి రమేష్ పై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇరువురి మధ్య 107 కేసు పెట్టినట్లు తెలిపారు. స్థలం వద్ద ఎవరైనా ఉన్నట్లయితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ కేసును సీఐ గోవిందరావు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ శ్రీశ్రీ రవిశంకర్ ను కలిసిన బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్





అనకాపల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త, బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆశ్రమంలో శ్రీశ్రీ రవిశంకర్ ను కలిసి, ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా బైరా దిలీప్ చక్రవర్తి రాజకీయాల్లో రాణించాలని, ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్. శ్రీశ్రీ రవిశంకర్ ను బైరా దిలీప్ కలిసిన సందర్భంలో అక్కడ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా ఉన్నారు. ఆయనతో కూడా పలు రాజకీయ అంశాలపై చర్చించారు బైరా దిలీప్ చక్రవర్తి. అనంతరం అక్కడే గల ఆశ్రమంలోని గోశాలలో సుమారు 2 వేల వరకు ఆవులు ఉన్నాయని తలుసుకొని కాసేపు గోమాతలకు సేవ చేసి తరించారు. గోమాతకు సేవ చేయడం మాతృ మూర్తికి, పితృ దేవతలకు సేవ చేయడంతో సమానమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఎన్‌ఆర్‌ఐలో ఘనంగా 4వ గ్రాడ్యుయేట్ డే

తగరపువలస ఫిబ్రవరి 23:మేజర్ న్యూస్...ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ కాలేజీ లో 2018 గాను 4వ గ్రాడ్యుయేట్ డే ఘనంగా ఎన్ఆర్ఐ డీన్ డా.పి.వి సుధాకర్ నిర్వహించచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఐపీఎస్ అధికారి ఎన్ఆర్ కె రెడ్డి,డా. రాధా రవిరాజు మాజీ వైస్ ఛాన్సెలర్ ఏయు.డా.ఎ కృష్ణ మూర్తిశాస్త్రి ఏఎన్ హెచ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వైద్య విద్యార్థులకు తమ అనుభవాలను తెలియజేశారు.భవిష్యత్ లో ఉత్తమ వైద్యులుగా పేరుప్రక్యతలు తమ సంవస్థకు తల్లితండ్రులు తేవాలని కోరారు.యంబిబిఎస్ పూర్తి చేసిన 152 మంది విద్యార్థులకు ధ్రువపత్రాలు



అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ ఐ వైద్య సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశలో రాబోయే తరానికి కాబోయే నాయకులు వాలంటీర్లే



పద్మనాభం,ఫిబ్రవరి23,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రజలకు నిరంతరం నిర్విరామంగా విశేషమైన సేవలను అందిస్తున్న వాలంటీర్లే రాబోయే తరానికి కాబోయే నాయకులని భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కొత్తకొవ్వాడ గ్రామంలో ఎంపీపీ కె.రాంబాబు, పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి

### వాలంటీర్లకు వందనంలో ఎమ్మెల్యే అవంతి
### జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ గిరిబాబు
### హాజరు కాకపోవడంపై ఎమ్మెల్యే అసహనం.

ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికలలో వైసీపీని గెలిపించుకుంటే వాలంటీర్లను పర్మినెంటు చేయడానికి,అలాగే ఐదు వేలు నుండి పదివేలకు వేతనం పెంచడానికి జగన్ సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. అయితే ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు హాజకాక పోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేసారు. అలాగే పాండ్రంగి, రేవిడి గ్రామాల నుండి నాయకులు రాకపోవడమే కాకుండా వాలంటీర్లు తక్కువ మంది హాజరవడంతో ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా 337 మంది వాలంటీర్లలో ఇద్దరకి వజ్ర, ఐదుగురికి రత్న, మిగిలిన 324 మంది సేవా మిత్రలను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటీసీ, నాయకులు బాస్కర్, ఆదిబాబు, బంగారప్పుడు, సత్యనారాయణ, అప్పారావు, ఎర్రిబాబు,అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన స్వాతంత్ర్య సమరయోధులను ఆదుకోండి

### కలెక్టర్ విజయ సునీతకు పడాల వీరభద్రరావు,
### కొట్టగుల్లి సుబ్బారావుల వినతి
### కలెక్టర్ ను సత్కరించిన పడాల వీరభద్రరావు, కొట్టగుల్లి

పాడేరు : భారత స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ సామ్రాజ్యంవాదులపై పోరు సల్పి, దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన, అల్లూరి సీతారామరాజు జిల్లాలో దుర్భర జీవితాలు గడుపుతున్న గిరిజన కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీతను జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి సుబ్బారావులు కోరుతూ శుక్రవారం ఐటిడిఏలో జరిగిన స్పందనలో ఒక వినతి పత్రాన్ని అందజేశారు. వారికి ప్రభుత్వం తరపున ఇళ్ళు కేటాయించి, ఉపాధి నిమిత్తం వారి కుటుంబంలో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని, వారి కుటుంబాలు నిలద్రొక్కుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలని వారు కలెక్టర్ ను కోరారు. అలాగే ఆరోగ్యం క్షీణించి విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్వాతంత్ర్య సమరయోధుడు గాం గంటం దొర మనవడు బోడి దొరకు మెరుగైన వైద్యం అందించాలని, ఆయన కోలుకొని ఆసుపత్రి నుండి బయటకి వచ్చేంతవరకు ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని వారు కలెక్టర్ ని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ బోడి దొరకు మెరుగైన వైద్యం అందించేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను పడాల వీరభద్రరావు, కొట్టగుల్లి సుబ్బారావులు శాలువ కప్పి, అల్లూరి సీతారామరాజు ప్రతిమను అందించి ఘనంగా సత్కరించారు. స్థానికంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో పడాల వీరభద్రరావు మాట్లాడుతూ మా జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం డిమాండ్ తో అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని, అయినా అల్లూరి స్మారక మందిరాలు ఏ



అభివృద్ధికి నోచుకోవడం లేదని, కృష్ణదేవిపేట అల్లూరి స్మారక పార్కుకు ఒకసారి 66 లక్షలు, ఒకసారి 50 లక్షలు అభివృద్ధి పనులు నిమిత్తం కేటాయించడం జరిగిందని స్వయంగా డిప్యూటీ సీఎం రాజన్న దొర ప్రకటించడం జరిగిందని, అయితే ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని, పార్క్ గోడ కూలిపోయి, నీటి సౌకర్యము లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, మంప, రాజేంద్రపాలెంలోని స్మారకమందిరాల అభివృద్ధిలో అవినీతి, అవకతవకలు జరిగితే పట్టించుకునే నాధుడే లేడని పడాల వీరభద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు.

జాతీయ అల్లూరి యువజన సంఘం ఉపాధ్యక్షుడుగా కొట్టగుల్లి సుబ్బారావు :

జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యవర్గ సభ్యుడిగా పాడేరు డివిజన్ ఇన్చార్జిగా ఉన్న కొట్టగుల్లి సుబ్బారావును ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు పడాల వీరభద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యదర్శులు శ్యామలా వరలక్ష్మి, శివంగి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు పోతిన వెంకటేశ్వరరావు, దూనబోయిన రమణ, సర్పంచ్ ఉషారాణి, మాజీ సర్పంచ్ దొర, దాట్ల శ్రీనివాసరాజు, గుంటు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు

### మంగమారి పేట తీరం ఆక్రమణతో

## 14 గ్రామాల మత్స్యకారులు ఆందోళన

భీమునిపట్నం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ : జీవీఎంసీ పరిధి 4వ వార్డు మంగమారి పేట తీరం లో బంద రాయిలు వేసి ఆక్రమణ చేస్తున్న వై. కా. పా.నాయకులపై 14గ్రామాల మత్స్యకారుల నాయకులు ఆందోళన చేశారు.మంగమారి పేట సముద్ర తీరంలో 14 గ్రామాల మత్స్యకారు ల నాయకులు దూడ అచ్చారావు, వాసుపల్లి నూకరాజు, వాసుపల్లి నల్ల బాబు, అమ్మోరు, దౌలపల్లి ఎల్లజీ, వాసుపల్లి గరగయ్య, కారి సన్యాసి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు ఆగడాలపై మండిపడ్డారు. వై. కా. పా.నాయకులు తీరంలో బంద రాయిలు వేయడం పై తీరం లో పడవలు పెట్టుకో వడానికి ఇబ్బందిగా ఉందని చెప్పారు. ఈ తీరంలో 14 గ్రామల మత్స్యకారులు మార్కెట్ జరిగే స్థలంలో రాళ్లు వేయడం సరి కాదని అన్నారు. రెవెన్యూ అధికారులు కూడా



పట్టించుకోవడం పట్టించుకోవటం లేదని వాపోయారు. మా బ్రతుకుల మీదకు వస్తే ఎదురు తిరుగుతామని అని చెప్పారు.

### కేంద్ర ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి

## పంచాయతీలను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీదే.



పద్మనాభం,ఫిబ్రవరి23,మేజర్ న్యూస్ : పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను దుర్వినియోగం చేసి పంచాయతీలను నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ ప్రభుతానికే దక్కుతుందని భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్ చార్జి పంచకర్ల సందీప్ మండల జనసేన అధ్యక్షుడు రామస్వామినాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నాపురం జంక్షను, తునివలస, నర్సాపురం,రెడ్డిపల్లి, పొట్నూరు, కోరాడ గెద్దపేట గ్రామాలలో సమస్యలపై పల్లెయాత్ర చేసి గెద్దపేట గ్రామంలో బసచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి అధికారం వచ్చిన తరువాత పంచాయతీలలో అభివృద్ధి కానరాలేదని ఆయన ఆరోపించారు. గ్రామాలలో రోడ్లు, డ్రెయినేజీ పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆయన అన్నారు. అలాగే చేతివృత్తులవారికి,కులవృత్తుల వారికి పనిముట్లు లేక ఆర్థికంగా అవస్థలు పడుతున్నారని ఆయన విమర్శించారు.అలాగే ఇటీవల వైసీపీ నాయకులు విలేకరులపై చేసిన దాడులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ రోజు విలేఖరులపైన , రేపు ఓటర్లపైన వైసీపీ నాయకులు దాడిచేస్తారని ఆయన ఆరోపించారు. ఈ దాడులను ఓటుతో తిప్పికొట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యార్థుల భోజనాల బల్లలకుల

## పూర్వ విద్యార్థుల విరాళం



.అనకాపల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: అనకాపల్లి ఏ ఎం ఏ ఎల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు బొడ్డేడ అప్పారావు అధ్యక్షతన పూర్వ విద్యార్థుల సంఘ కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు, అనకాపల్లి జార్జి క్లబ్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు పూర్వ విద్యార్థుల సంఘానికి 10,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంఘం సేకరించిన మొత్తం 64 వేల రూపాయల చెక్కును విద్యార్థుల భోజనాల బల్లల కోసం ప్రిన్సిపల్ డాక్టర్ గల్లా జయబాబు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పెనుమత్స కృష్ణంరాజు, కోశాధికారి యెల్లేటి జగదీశ్వరరావు, ఉపాధ్యక్షురాలు, ఏ ఎం ఏ ఏ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోరుబిల్లి లావణ్య, వ్యాయామ సంచాలకులు డాక్టర్ కే ఏ ఎస్ నాయుడు, పర్యవేక్షకురాలు పెంటకోట అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహనా సదస్సు



**తగరపువలస, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం భీమిలి మండలం స్థానిక చిట్టీవలస బొగ్గు రోడ్డు నందు ఉన్న శ్రీ కృష్ణ డిగ్రీ కాలేజీ లో 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం పై అవగా హన కల్పించారు. కాలేజీ కరెస్పాండంట్ నరసింగరావు మాట్లాడుతూ విద్యా ర్థులు ఓటు వేసేటప్పుడు రాజకీయ పార్టీ ముఖ్యం కాదు. నిజాయితీగా పని చేసే వ్యక్తులును చూసి ఓటు వినియోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ చిట్టీరెడ్డి, మిగతా అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పాలొగొన్నారు.

## బొండపల్లిలో దారుణ హత్య

### తల్లిదండ్రులను హత్య చేసిన కుమారుడు



**బొండపల్లి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా బొండపల్లి ఎస్సీ కాలనీలో శుక్రవారం దారుణం జరిగింది. తల్లి దండ్రులు డోల రాము(55), జ యలక్ష్మి (40) లను కుటుంబ కలహాల నేపథ్యంలో కుమారుడు లక్ష్మణరావు శుక్ర వారం కత్తితో దాడి చేసి హత్య చేశాడు. రాము తొలి భార్య ఇంటి నుంచి వెళ్లిపో వడంతో జయలక్ష్మిని 2వ వివాహం చేసుకున్నాడు. ఈ మేరకు కుమారుడు లక్ష్మణ రావు వేరే ఇంటిలో ఉంటున్నాడు. సవతి తల్లి జయలక్ష్మి కారణంగా గొడవలు జరగడంతో కొడుకు లక్ష్మణరావు, తల్లిదండ్రులను హత్య చేసాడు. గజపతినగరం సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్.ఐ లు లక్ష్మణరావు మహేష్ సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### బ్రాహ్మణులు, హిందూ

## దేవాలయాలపై దాడులను ఆపాలి



**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** వైకాపా ప్రభుత్వంలో బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులు, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులు, మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యం చేయటం ద్వారా బ్రాహ్మణులకు జరిగిన అన్యాయం పై ప్రశ్నిస్తూ మరియు నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయుటకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో “బాబు చెంతకి - బ్రహ్మ(ణ)స్త్రం” బాధిత బ్రాహ్మణుల విముక్తికి “జనసేన” తో సన్నద్ధం... అనే కార్యక్రమాన్ని ప్రారంభించుటలో భాగంగా శుక్రవారంపార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో విజయనగరం నియోజక వర్గ ఇంచార్జ్ అదితి విజయలక్ష్మి గజపతి రాజు చేతుల మీదుగా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సాధికార కమిటీ పార్లమెంట్ కన్వీనర్ ఇనుగంటి రాకేష్ శర్మ, బ్రాహ్మణ సంఘ నాయకులు పేరి రామయ్య పంతులు, పార్లమెంట్ బ్రాహ్మణా సాధికార కమిటీ సభ్యులు ధవళ వెంకటరావు, మర్ల రవికుమార్, పప్పు రాము, మెహర్, మరియు బ్రాహ్మణా సంఘ సభ్యులు తాతా రామారావు, నగేష్, విశ్వేశ్వర శాస్త్రి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పల్స్ పోలియో విజయవంతంచేద్దాం

### వైద్యాధికారులు డాక్టర్ సంతోష్ కుమార్ ,డాక్టర్ కార్తీక్‌లువెల్లడి



గరుగుబిల్లి, ఫిబ్రవరి23, మేజర్ న్యూస్: మార్చి మూడవ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలి యో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని గరుగుబిల్లి, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ సంతోష్ కుమార్ డాక్టర్ కె కార్తీక్ లు అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పల్స్ పోలియో కార్యక్రమం పై మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భం గా వైద్యాధికారులు సంతోష్ కుమార్ , కార్తీక్ లు మాట్లా డుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలను వైద్య సిబ్బంది వేయడం జరుగుతుందన్నారు ఈ మేరకు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ఆయా గ్రామాల్లో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేస్తున్నామన్నారు. లక్ష్యానికి మించి పల్స్ పోలియో చుక్కల ను వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈసమావేశంలో ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాల రావు ,వైద్య సిబ్బంది చింతాడ ఉదయకుమారి ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వామివారి శ్రీచక్రతీర్థ స్నానం కార్యక్రమం

### ఈవో సూర్యనారాయణ వెల్లడి



గరుగుబిల్లి ,ఫిబ్రవరి 23 ,మేజర్ న్యూస్: తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం లో భాగంగా శనివారం పవిత్ర నాగావళి నదిలో శ్రీచక్ర తీర్థస్నానం కార్యక్ర మంను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు. తోటపల్లి శ్రీవెంకటేశ్వ రస్వామి ఆలయంలో శు క్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉదయం సుప్రభాతసేవ, నిత్యారాధన విశేష హోమములు మంగళశాసన ములు తదితర పూజా కార్యక్ర మాలు జరగనున్నాయని తెలిపారు. అనంతరం పవిత్ర నాగావళి నదిలో శ్రీచూర్ణోత్సవం, శ్రీచక్రతీర్థస్నా నములు కార్యక్రమ మును ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈకార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో జరుగు తుందన్నారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మర్రాపు సత్యనా రాయణతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు హాజరు కానున్నారని పేర్కొన్నా రు

## రేపునా గూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



గరుగుబిల్లి, ఫిబ్రవరి23, మేజర్ న్యూస్: మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని విద్యుత్తు సబ్ స్టేషన్ మెయింటినెన్స్ పనులు కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగు తుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బొంతాడ శంకర్రావు తెలిపారు. ఈమేరకు మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. నాగూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని నాగూరు ,రావివలస ,లఖనాపురం, చిలకాం తదితర గ్రామాలకు విద్యుత్ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ పనులు కారణంగా ఉదయం ఏడు గంటల నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. పార్వ తీపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు మెయిం టినెన్స్ పనులు జరుగుతున్నాయని చెప్పారు.మెయింటి నెన్స్ పనులు కారణంగా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగదారులు ఈవిషయ మును గమనించాలని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బొంతాడ శంకరరావు తెలిపారు.

## రజక కులస్తులకు తీవ్రఅన్యాయం

గుర్ల ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్కు) రజక కులస్తులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తుందని ఉమ్మడి విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల రజక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గండ్రేటి సింహాచలం అన్నారు. శు క్రవారం గుర్లలోమాట్లాడుతూ మన దేశంలో 19 రాష్ట్రాలలో రజకులు జాబితాలో ఉన్నారని, మన తెలుగు రాష్ట్రాలలో మాత్రం బీసీ కులాల్లో ఉన్నామనిఅన్నారు, మన పక్క రాష్ట్రం అయిన ఒడిస్సా లో కూడా జాబితా లో ఉన్నారనిన్నారు. రేపు జరగబోయే ఎన్నికలలో మాకు ఎవరైతే %ంఎ% జాబితాలో చేరుస్తామని మాట ఇస్తారో ఆ పార్టీకి మా రకుల మద్దతు ఉంటుందనిఅన్నారు. ఈ ఉమ్మడి జిల్లాలలో సుమారుగా 150000 ఓటర్లు ఉన్నారని అదేవిధంగా రాష్ట్రం మొత్తం మాకు 5 , ఒక సీటు కేటాయించే ఓటర్లు ఉన్నామని కావున రాబోయే ఎన్నికలలో మాకు ఈ సీట్లు కేటాయించాలని అన్నారు.అలా సీట్లు ఇచ్చేవారికే మా మద్దతు ఉంటుందనిన్నారు. అదే విధంగా స్థానిక సంస్థల లో కూడా సీట్లు కేటాయించాలని ఇలా జరిగినప్పుడే మా %ంఎ% జాబితాలో చేర్చే సాధన సాధ్యం అవుతుంది అని అన్నీ పార్టీలు వారు మా ఓటు బ్యాంకు ను వాడు కుంటున్నారే తప్పు మాకు ఎటువంటి ఉపయోగం లేదుఅన్నారు.. కావున రాబోయే ఎన్నికలలో ఎవరైతే మాకు హామీ ఇస్తారో వారికి మా మద్దతు ఉంటుందనిఅన్నారు

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలాప్రజలుసహకరించాలి

### ఎన్నికలపైఉల్లిభద్రలో సమావేశం



గరుగుబిల్లి ,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు కోరారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో త్వరలో జర గనున్న సార్వత్రిక ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అమ్మనరావు మాట్లాడుతూ ఎటువంటి తగా దాలు, వ్యక్తిగత తగాదాలు, ఘర్షణలకు, దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియకు విఘాత%శీ% కలిగిస్తే జరిగే పరిణా మాలు తీవ్రంగా ఉంటాయన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి పోలీస్ స్టేషన్ లు, కోర్టులు చుట్టూ తిరగవద్దని హితవు పలికారు. ఈసమావేశంలో గ్రామ స్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## పాతపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ గేదెల చైతన్య



మెళియాపుట్టి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని భరణికోట గ్రామానికి చెందిన సవర నందిని అనే విద్యార్థి స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతుంది. ఆ బాలిక ఆశ్రమం పాఠశాలలోనే అనారోగ్యం పాలై పరిస్థితి విషమించడంతో విద్యార్థిని సంరక్షణ మేనమామకు కబురు చేసి మీరు ఆసుపత్రికి తీసుకు వెళ్లిపోవాలని అక్కడ హాస్టల్ వార్డెన్ మరియు ప్రధాన ఉపాధ్యాయులు రాత్రి 8 గంటల సమయంలో కబురు చేసినట్లు బాలిక సంరక్షకులుగా ఉన్నటువంటి మేనమామ తెలిపారు. అయితే అప్పటికే హుటా హుటిన ఆసుపత్రికి తరలించినప్పటికీ పాప మరణించింది. పలు వార్త పత్రికల్లో ప్రచురితమైన విషయం తెలుసుకున్న పాతపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ గేదెల చైతన్య భరణికోట గ్రామానికి చేరుకొని బాలిక సంరక్షకులుగా ఉన్నటువంటి బాలిక మేనమామ సవర శ్రీరాములు అమ్మమ్మ రాజమ్మ ను పరామర్శ చేసి జరిగిన విషయాన్ని తెలుసుకున్నారు. దీనికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని చైతన్య అన్నారు. అలాగే భరణికోటలో ఉన్న ఆశ్రమం పాఠశాలను పరిశీలించి అక్కడ ప్రధానోపాధ్యాయుల్ని కలిసి అక్కడ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఆశ్రమం పాఠశాలలో తప్పనిసరిగా స్టాఫ్ నర్స్ అనేది నియమించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం నియమించడం లేదు. అక్కడ బాలికల ఆశ్రమం పాఠశాల అయినప్పటికీ అక్కడ వాచ్మెన్ పర్యవేక్షణ కూడా లేదు. దీనిపై పాతపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ గేదెల చైతన్య ఇది ప్రభుత్వం ముమ్మాటికీ చేసిన తప్పిదం వల్లే బాలిక ఈ మరణం సంభవించిందని ఆయన ఖండించారు. ఆయనతో పాటు మెళియాపుట్టి జనసేన పార్టీ మండల నాయకులు దుక్క బాలరాజు, తిరునగిరి ప్రసాద్, సవర రామ్మూర్తి, సవలాపురం చంటి, బ్రహ్మపురి చంద్రమోహన్,పిట్ట చంద్రశేఖర్, బమ్మిడి వెంకట్రావు, తారక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రతీ రోజుపరిశీలించాలి

**అధికారులకు దిశ నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్...**

**వేతనదారులకునిర్దేశించిన వేతనం అందేలా పనులు చేప ట్టాలి.....**

**ఆడిందేఆట పాడిందేపాటగా**

**వ్యవహరిస్తున్నసిబ్బంది తీరు మార్చుకోవాలి...**



గరుగుబిల్లి, ఫిబ్రవరి23, మేజర్ న్యూస్: ఆయా గ్రామపంచా యతీల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఉపాధి హామీ పథకం సిబ్బంది ఇకపై ప్రతిరోజు పనులను పరిశీలిం చాలి.... ఉపాధి హామీ పథకం పనులు ప్రస్తుతం ముమ్మరంగా జరుగుతున్న సమయంలో మొక్కుబడిగా పనులు పరిశీ లిస్తున్న అధికారులు తీరు మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ , డుమా పిడి కె రామచంద్రరావులు సంబం ధిత సిబ్బందికి హెచ్చరికలు చేశారు. ఇంత వరకు ఆడిందే ఆట పాడిందే పాట వ్యవహా వరిస్తున్న ఉపాధి హామీ పథకం సిబ్బంది తీరు మార్చు కోవాలని అలా కాని యెడల ఇంటికి పంపించేం దుకు వెనుకాడ బోమని డుమా పిడి కె రామచంద్రరావు ఉపాధి హామీ పథకం సిబ్బందిని హెచ్చరించినట్లు తెలిసింది. ఈనేప థ్యం లోనే ఇటీవల చినగుడబ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు పరిశీలించిన సమయంలో లోపాలను గుర్తించి ఇందుకు బాధ్యులైన సాంకేతిక సహాయకులపై వేటు వేశారు. అదేవిధంగా పనులకు హాజరు కాకుండా ఇంతవరకు మస్తర్లలో పేర్లు నమోదు చేసుకున్న వారి ఆటలు చెల్లెలా వ్యవహరించిన క్షేత్ర సహాయకుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పనులు పర్యవేక్షిస్తున్న మండల స్థాయి అధికారులకు సూచించారు. ఒకరికి బదులు ఇంకొక రు పనులకు హాజరు కాకుండా కట్టడి చేయాలని అలా చేయకుండా మెతకవైఖరి వహించిన సిబ్బందిని ఉపేక్షించకుండా వేటు వేయాలని ఇప్పటికే మండల ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారి, మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణకు జిల్లా కలెక్టర్ తో పాటు, డుమా ప్రాజెక్టు డైరెక్టర్ సూచించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఎంపిడిఓ సూర్యనారాయణ కొంకడివరం గ్రామం లో పనులు పరిశీలించిన సమయంలో చిన్నచిన్న లోపాలను గుర్తించారు. గుర్తించిన లోపాలు మరలా జరగకుండా చూడాలని లేనియెడల సంబంధిత క్షేత్ర సహాయకులను బాధ్యులు చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో లోపాలు జరగకుండా చూడ వలసిన బాధ్యత క్షేత్ర సహాయ కులు దేనని, లేని యెడల సంబంధిత క్షేత్ర సహాయకులను ఇంటికి పంపి స్తామన్న విషయ మును గుర్తుంచు కుని ఎటువంటి లోపాలు లేకుండా పనులు జరిగేలా చూడాలని సూచించారు

# పకడ్బందీగా గ్రూప్-2 పరీక్షలు

**80 కేంద్రాల్లో హాజరు కానున్న**

**26,452 మంది అభ్యర్థులు**

**పరీక్ష నిర్వహణ పై చీఫ్ సూపరింటెండెంట్ లు,**

**లైజన్ అధికారులకు అవగాహన**

**విజయవంతంగా నిర్వహించాలి**

**జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి అనిత**



విజయనగరంబ్యూరోఫిబ్రవరి 23: (మేజర్ న్యూస్ ):ఈ నెల 25 న జరగనున్న గ్రూప్ %--% 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి అనిత తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10.30 నుండి 1 గంట వరకు జరుగుతుందని, జిల్లాలో 80 కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. 80 కేంద్రాలకు గాను 24 రూట్లు గా విభజించి 24 మంది జిల్లా అధికారులను రూట్ ఆఫీసర్లగా నియమించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు లైజన్ అధికారులుగా తహసిల్దార్ లను నియమించామని తెలిపారు. శు క్రవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసుర్ల తో సమావేశం ఏర్పాటు చేసి పరీక్షా నిర్వహణ, నిబంధనల పై అవగాహన కలిగించారు. రూట్ అధికారులు ముందు రోజే వారి రూట్లను తనిఖీ చేసుకోవాలని తెలిపారు. పరీక్షా పత్రాలు తీసుకున్న దగ్గర నుండి పరీక్ష అనంతరం ఆన్సర్ పేపర్లను సబ్మిట్ చేసే వరకూ చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పేపర్లు తీసుకునేటప్పుడు వెన్యూ కోడ్ సరి చూసుకోవాలని, పరీక్ష కు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షున్నంగా చదువుకోవాలని తెలిపారు. అదే విధంగా లైజన్ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, సీటింగ్ ఏర్పాట్లు, తాగు నీటి సదుపాయం, మహిళలకు, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్లు ఉండేలా ఏర్పాట్లను గావించాలన్నారు. . ఉదయం 9.30 గంటల తర్వాత మెయిన్ గాట్లను మూసివేయాలని, పరీక్ష పూర్తి అయిన తర్వాత 1 గంటకే అభ్యర్థులను బయటకు విడిచిపెట్టాలని సూచించారు. పరీక్ష హాల్ లో ప్రతి రూమ్ వద్ద అభ్యర్థుల నంబర్లను డిస్ప్లే చేయాలనీ, రూమ్ లను చూపేలా డిస్ప్లే బోర్డు లను ఏర్పాటు చేయాలనీ, రూమ్ ప్లాన్ లో ఏ పి పి ఎస్ సి ఇచ్చిన నమూనా నే పాటించాలని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ లు వెంటనే ఇన్విజిలేటర్ల తో సమావేశం ఏర్పాటు చేసి నిబంధనలను వివరించాలన్నారు. అత్యవసర చికిత్స నిమిత్తం వైద్య సేవలను ఏర్పాటు చేయాలనీ, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వికలాంగులకు , గర్భిణీలకు వీలున్నంతవరకు గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఏర్పాటు చేయాలనీ అన్నారు. పరీక్షలలో ప్రతి విషయాన్నీ స్పష్టంగా చదువుకొని నిబంధనలను అనుసరిస్తూ విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఏ పి పి ఎస్ సి సభ్యులు శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 899 పోస్టుల కోసం 4,83,525 మంది అభ్యర్థులు గ్రూప్ 2 స్క్రీనింగ్ పరీక్ష కు హాజరు కానున్నారని తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సిబ్బందికి గానీ అభ్యర్థులకు గానీ సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులకు సూచనలు : హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 9.30 గంటల నుండి 10.15 వరకు మాత్రమే హాల్ లోనికి అనుమతించడం జరుగుతుందని డి.ఆర్.ఓ స్పష్టం చేసారు. పరీక్ష హాల్ లోనికి సెల్ ఫోన్ గానీ, స్మార్ట్ వాచ్ లను గానీ మరే విధమైన ఎలక్ట్రానిక్ పరికరలాను గానీ తీసుకు వెళ్లకూడదని తెలిపారు. పరీక్ష తర్వాత పేపర్ పూర్తి అయిన సరే 1 గంట తర్వాతే అభ్యర్థులు బయటకు వెళ్ళాలని, అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకువెళ్లాలని స్పష్టం చేసారు. వికలాంగులకు 40 శాతం పైబడిన వారికీ స్క్రైబ్ ను స్వయంగా తీసుకురావచ్చునని లేదా సెంటర్ లోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే స్క్రైబ్ విద్యర్థత పరీక్ష విద్యార్హత కన్నా తక్కువ స్థాయి ఉండాలని తెలిపారు. స్క్రైబ్ అవసరత ఎవరెవరికి ఉందొ ఆయా కేంద్రాలకు ముందే తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ఏ సమావేశం లో ఏ పి పి ఎస్ సి అసిస్టెంట్ సెక్రటరీ వెంకట రావు, ఇతర సిబ్బంది, పలు కళాశాలల, పాఠశాలల యాజమాన్యాలు , చీఫ్ సూపరింటెండెంట్లు , రూట్, లైజన్ అధికారులు పాల్గొన్నారు

## ఉత్తరాంధ్ర ప్రాంతంలో సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి పచ్చ మీడియా ప్రతినిధులకు కనిపించదా..




విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గౌరవ విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పత్రిక సమావేశంలో మాట్లాడుతూఈ రోజు ప్రధాన పత్రికలో ఉత్తరాంధ్రంటే... ఉత్తదనుకుంటివా..? అని ఒక కథనాన్ని ప్రచురించి అందులో అన్ని అవాస్తవాలు ముద్రించి , ఈ ప్రాంత రైతాంగాన్ని, ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత రైతాంగానికి నాడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి గారు ఎంతగానో చేయూతని అందించారని, గత ప్రభుత్వం ఏడు గంటల రైతులకు కరెంట్ అందిస్తే ఈ ప్రభుత్వంలో తొమ్మిది గంటలు పగటి పూటనే కరెంట్ అందిస్తున్నారని తెలిపారు.ఈ ప్రాంతంలో సాగునీరు ప్రాజెక్టులు మరింత పటిష్టం చేసి నిరంతరంగా రైతులకు సాగునీరు అందించి విత్తనాల విక్రయం నుంచి పంట కొనుగోలు వరకు గతంలో ఎన్నడూ లేదు విధంగా సీఎం జగన్ ప్రభుత్వం రైతులకు ఎంతగానో సహకారం అందిస్తుందని, ఈ ప్రాంత ప్రజల ఆశయాలకు అనుగుణంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు సీఎం జగన్ గారు చేపడితే పచ్చ మీడియా ప్రతినిధులకు అవేవీ కనిపించవా అని ప్రశ్నించారు. కేవలం ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి గారి ప్రతిష్టను దెబ్బతీసి, అవస్తవాలు ప్రచురించి, ప్రజలను మోసం చేసేందుకు పచ్చ మీడియా ప్రయత్నిస్తుందని అన్నారు.

## జిల్లాలో 1897 పోలింగ్ కేంద్రాలు

### రెండు కౌంటింగ్ సెంటర్స్-జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 23 ః(మేజర్ న్యూస్): జిల్లాలో మొత్తం 1897 పోలింగ్ కేంద్రాలు, రెండు కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ముఖ్య కార్యనిర్వహణాధికారి ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 1847 పోలింగ్ కేంద్రాలతోపాటు, సాలూరు నియోజకవర్గం పరిధిలోని మెంటాడ మండలంలో 50 పోలింగ్ కేంద్రాలు కలిపి మొత్తం 1897 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు తదితర కనీస మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలు, మైక్రో అబ్జర్వర్లను ఇప్పటికే గుర్తించి, వారి జాబితాను ఆన్‌లైన్లో నమోదు చేసినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం లెండి ఇంజనీరింగ్ కళాశాల, సెంచూరియన్ విశ్వవిద్యాలయం భవనాలను పరిశీలించి, ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించి ఫారమ్ 6,7,8 ల పురోగతిని కలెక్టర్ వివరించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇఆర్ఓలు, తాశిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, డిటిలు పాల్గొన్నారు

## సమాజ నిర్మాణమే రోటరీ ధ్యేయం

### విజయనగరం రోటరీ ప్రధాన క్లబ్ అధ్యక్షులు కె.కృష్ణ శాంతి




విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి23(మేజర్ న్యూస్): ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే రోటరీ ధ్యేయమని విజయనగరం రోటరీ ప్రధాన క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కె. కృష్ణ శాంతి పేర్కొన్నారు. రోటరీ సంస్థ ఆవిర్భవించి 119 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పట్టణంలోని కంటోన్మెంట్ రోటరీ టవర్ వద్ద పేదలకు ఆహార పంపిణీ చేశారు. అనంతరం మహారాజ కళాశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాలను ప్రారంభించిన అధ్యక్షులు డాక్టర్ కృష్ణ శాంతి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో ఉచితంగా వైద్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు ఆరోగ్య తనిఖీలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. షుగర్, బీపీ, ఈసీజీ తదితర పరీక్షలను ప్రజలకు ఉచితంగా నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సమాజం లో అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే సామాజిక ప్రగతి సుసాధ్యం అవుతుందన్నారు. రోటరీ వైద్య శిబిరాల సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు నీతూ విజ్వానీ, మాటూరి మురళీకృష్ణ, నారాయణ మూర్తి, మేఝరాజ్ రాతీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కె.కళాశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్): ప్రపంచ రోటరీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం రోటరీ సెంట్రల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్.కె. డిగ్రీ కళాశాల లో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు వి.వి.రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం లో రక్తం నిల్వల కొరతను అధిగమించేందుకు రక్తదాన శిబిరాల నిర్వహణ కు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ శిబిరం ద్వారా సేకరించిన 70యూనిట్ ల రక్తాన్ని రోటరీ బ్లడ్ బ్యాంకు మరియు ఎస్.వి.ఎన్.బ్లడ్ బ్యాంకు కు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఆర్.శంకర్ రెడ్డి, క్లబ్ పాస్ట్ గవర్నర్ ఎం. రామారావు, బి. అశోక్ , ఎం.అశోక్, న్యాయవాది జయకృష్ణ, కె.ఆర్.కె.రాజు, జగదీష్, తదితరులు పాలుగొన్నారు..

## 5,186 ఇళ్లపట్టాలను పంపిణీ చేసిన కలెక్టర్

విజయనగరం బ్యూరోఫిబ్రవరి 23 ః(మేజర్ న్యూస్): నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా, పేదల పేరిట రిజిష్టర్ చేసిన ఇళ్ల పట్టాలను లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పంపిణీ చేశారు. ఒంగోలులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి శుక్రవారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సుమారు 25వేల మంది పేదలకు రిజిష్టర్డ్ పట్టాలను సిఎం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి రిజిష్టర్డ్ పట్టాలను అంజదేశారు. విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత క్రింద సారిక ఎబిసిడి లేఅవుట్లలో 3,403 మందికి, జమ్ము నారాయణపురంలో 1053 మందికి, 90 రోజుల కార్యక్రమం క్రింద గుంకలాం లేఅవుట్‌లో 730 మందికి, మొత్తం 5,186 మందికి పట్టాలను పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి శ్రీనివాసరావు, డిఇలు, ఎఈలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పత్రికా విలేకరులపై దాడులు నివారించాలి



గుర్ల ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్ప) వైసిపి ప్రభుత్వం లోదాడులు విపరీతంగా పెరిగాయని కేసులు కూడా పెరిగాయని మండల ప్రెస్ కమిటీ సభ్యులుమజ్జి రామారావు చండక సూర్యనారాయణ అన్నారు. శు క్రవారం గుర్ల తాసిల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పత్రిక స్వేచ్ఛను కూడా భంగం కలిగించే విధంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయన్నారు. దాడులు కేసులు జరక్కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొన్న జరిగిన దాడుల్లో పాల్గొన్న నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. తౌడు, అసిరప్పడు, రామారావు సత్యనారాయణ నరసింహమూర్తి రాముడుయుడు తదితరులు పాల్గొన్నారు

